## తెలంగాణ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ చక్రపాణికి సన్మానం

**మేడ్చల్, మే 11, ప్రభాతవార్త :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్‌గా ఎంపికైన మేడ్చల్ కోర్టు న్యాయవాధి బర్మా చక్రపాణిని కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకుడు కొలను హన్మంత్‌రెడ్డి, ఏఐసిసి పరిశీలకులు రావుల చిన్నారెడ్డి, ప్రముఖ న్యాయవాదులు, నాయకులు పాల్గొన్నారు.



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ లీగల్‌సెల్ కన్వీనర్ చక్రపాణిని సన్మానించిన నాయకులు

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



## కారు ఢీ కొనడంతో రెండేళ్ల బాలుడు మృతి

**బోడుప్పల్, మే11 (ప్రభాతవార్త):** వేగంగా వచ్చిన కారు ఢీ కొనడంతో రెండేళ్ల బాలుడు మృతి చెందిన సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. హనుమకొండకు చెందిన జయంత్, దివ్య దంపతులు తమ రెండేళ్ల కుమారుడు శివతో పాటు నగరానికి వచ్చి బ్రతుకుతున్నారు. మేడ్చల్ జిల్లా మేడిపల్లిలోని పంచవటి కాలనీలో ప్రియా కన్వెన్షన్ అపార్ట్‌మెంటులో కాపలాదారులుగా పని చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం అపార్ట్‌మెంటులోని పార్కింగ్ ఏరియాలో బాలునికి అన్నం తినిపించిన తల్లి గదిలోకి వెళ్లింది. అదే సమయంలో అపార్ట్‌మెం టులో నివసించే విష్ణుతేజ కారుతో వచ్చి బాలుడిని ఢీకొనడంతో అకక్కడిక్కకడే మరణించాడు. విష్ణుతేజ కారుతో వేగంగా వచ్చి ఢీకొట్టడంతోనే బాలుడు మృతి చెందాడని బాలుని తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన మేడిపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



శివ (ఫైల్)



పోలింగ్ సిబ్బందికి ర్యాండమైజేషన్ పూర్తి చేసిన ఎన్నికల పరిశీలకులు ప్రియాంక శుక్లా, జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్, తదితరులు

## పోలింగ్ సిబ్బందికి మూడవ విడత ర్యాండమైజేషన్ పూర్తి

### ఎన్నికల పరిశీలకులు, జిల్లా ఎన్నికల అధికారి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 11, ప్రభాతవార్త**

మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సందర్భంగ పోలింగ్ సిబ్బందికి సంబంధించి మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల సాదారణ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా, జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్‌లు పూర్తి చేశారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని ఎన్ఐసి హాల్‌లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంకు సంబంధించి ఎన్నికల నిబంధనల ప్రకారం పారదర్శకంగ ఎన్ఐసి స్టాఫ్ట్‌వేర్ వినియోగిస్తూ ఆన్‌లైన్‌లో పోలింగ్ సిబ్బందికి సంబంధించిన మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేయటం జరిగిందన్నారు. ఈ సందర్భంగ ఎన్నికల అధికారి గౌతమ్ మాట్లాడుతూ మేడ్చల్, మల్కాజ్‌గిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్ నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 2425 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మూడవ విడత ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయటం జరిగిందని జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతమ్ పేర్కొన్నారు. ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు 2,860టీమ్స్ ఏర్పాటు చేశామని అన్నారు. పోలింగ్ సిబ్బందికి మూడవ విడత ర్యాండమైజేషన్ కేటాయింపు ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. 2425పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు, వీటికి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఓపిఓలను కేటాయించామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, డిఇఓ విజయకుమారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సుల సేవలు అభినందనీయం




నర్సుల దినోత్సవంలో కేక్ కట్ చేస్తున్న సీఓఓ నీలిమ, సిబ్బంది

**ఘట్‌కేసర్, మే 11, ప్రభాతవార్త:** నర్సులు నిజమైన సేవామూర్తులని నీలిమ ఆసుపత్రి సీఓఓ ఎస్.నీలిమ అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని నీలిమ ఆసుపత్రిలో శనివారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా సీఓఓ నీలిమ ఆసుపత్రి నర్సులు, సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి అందరికి తినిపించారు. కరోనా సమయంలో వైద్యులు, రోగులకు అనునిత్యం అందుబాటులో ఉంటూ స్వీయరక్షణతో పాటు బాధితులను కూడా రక్షించేందుకు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పాటుపడ్డారని ఆమె కొనియాడారు. 1820 మే 12న నర్సు వృత్తి ఆవిర్భావానికి, వృత్తి గౌరవానికి ప్రతీక అయిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా ఆమె చేసిన త్యాగపూరితమైన కృషి ఫలితంగా నర్సుల వృత్తి కొనసాగడమే కాకుండా వైద్య రంగానికి వెన్నె తెచ్చిందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సిబ్బంది భరత్‌రెడ్డి, నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సొసైటీ ఋణం తీసుకున్నానే కానీ డిఫాల్టర్‌ను కాను: ధర్మారెడ్డి

**ఘట్‌కేసర్, మే 11, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘంలో ఋణం తీసుకున్నానే కానీ డిఫాల్టర్‌ను కాలేదని సొసైటీ డైరక్టర్ చందుపట్ల ధర్మా రెడ్డి అన్నారు. తాను డిఫాల్టర్‌ను అంటూ డైరక్టర్ బీరెడ్డి స్రవంతి జిల్లా సహకార శాఖ అధికారికి ఫిర్యాదు చేయడాన్ని శనివారం ఆయన ఖండించారు. తాను సొసైటీ నుంచి ఋణం పొంది ఆర్థిక ఇబ్బందులతో రెండు వాయిదాలు చెల్లిం చలేదని తాను డిఫాల్టర్‌గా సొసైటీ పాలకవర్గం సర్వసభ్య సమావేశంలో ఎక్కడ ప్రకటించలేదని ఆయన వివరణ ఇచ్చారు. సొసైటీ బైలా తెలుసుకోకుంగా స్రవంతి చౌకబారు ఆరోపణలు చేయడం తగదని తనపై తప్పుడు ప్రచారం చేస్తు న్న ఆమెకు భూమి లేకున్నా సభ్యత్వం పొంది డైరక్టర్‌గా కొనసాగుతున్నారని విమర్శించారు. సొసైటీ 2020 జూలైలో రూ.15 లక్షలు మధ్యకాలిక ఋణం తీసుకున్నానని ఇప్పటి వరకు అన్ని వాయిదాలు చెల్లిస్తూ వస్తున్నానని ఇటీవల తనకు ఎండీ డిమాండ్ నోటీసు జారీ చేసి వాయిదా మొత్తం రూ.4,99,950లు చెల్లించాలని పేర్కొన్నారని రెండు వాయిదాలు చెల్లించకుంటే డిఫాల్టర్‌గా ఏలా ముద్ర వేస్తారని ధర్మారెడ్డి ప్రశ్నించారు.

## దళిత మోర్చా మండల అధ్యక్షుడిగా మహేందర్



**షాబాద్, మే 11, ప్రభాతవార్త :** బీజేపీ దళిత మోర్చా మండల అధ్యక్షునిగా షాబాద్ మండలం బోనగిరిపల్లి గ్రామానికి చెందిన లింగాల మహేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు కిరణ్ తెలిపారు. ఈసందర్భంగా మహేందర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపా రు. మండలంలో పార్టీ అభివృద్దికి కోసం కష్టపడి పనిచేస్తానన్నారు.

# చేవెళ్ళ పార్లమెంట్ బరిలో ముగ్గురు

### కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం, బిజెపి అభ్యర్థి కొండా మధ్యనే పోటీ... చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్



గడ్డం రంజీత్‌రెడ్డి | కొండ విశ్వేశ్వర్‌రెడ్డి | కాసాని జ్ఞానేశ్వర్

**చేవెళ్ళ, మే 11, ప్రభాతవార్త** చేవెళ్ల పార్లమెంట్ బరిలో ముగ్గరు ఉద్దండులు పోటీపడుతున్నారు. చేవెళ్ల పార్లమెంట్ బరిలో కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం రంజీత్‌రెడ్డి,బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి, బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌లు పోటా పోటీగా ప్రచారం నిర్వహించారు. బరిలో ముగ్గురు అభ్యర్థులు ఉన్నప్పటికి పోటీ మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం-బిజెపి అభ్యర్థి కొండల మద్యనే పోటీ నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థి, బిజెపి అభ్యర్థిలు ఇద్దరు నువ్వా..నేనా.. అన్నట్లు ప్రచారం సాగింది. ఎవరు గెలుస్తారనేదానిపై కూడ అంచనాలు వేయలేకపోతున్నారు. బిఆర్ఎస్ క్యాడర్‌ను కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజీత్‌రెడ్డి కాంగ్రేస్ పార్టీలో చెర్చుకున్నారు. దీంతో పాత కాంగ్రెస్ కొత్త కాంగ్రెస్ నాయకులు మద్య విబేదాలు ఉన్నాయని స్పష్టంగా తెలుస్తుంది.బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్‌రెడ్డిలు తనదైన శైలిలో ప్రచారం చేసుకుంటున్నారు. గతంలో చేసిన అభివృద్ధి, తాను గెలిస్తే చేసే అభివృద్ధితో పాటు మోడీ ప్రభుత్వం మళ్లీ రావాలంటూ విస్తృతంగా ప్రచారం చేశారు.2014-2019 వరకు కొండ విశ్వేశ్వర్‌రెడ్డి ఎంపిగా పనిచేశారు. 2019-2024 వరకు గడ్డం రంజీత్‌రెడ్డి ఎంపిగా పనిచేశారు. ఇద్దరు ఎంపిలుగా బిఆర్ఎస్ పార్టీ నుండి పోటి చేసి గెలుపోందినవారే. ఇద్దరు నేతలు టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని మాత్రమే చేప్పడంలేదు. తాము ఎంపిగి పనిచేసిన కాలంలో చేసిన అభివృద్ధి అంటూ ప్రచారం చేస్తున్నారు.కాలం మారినట్లు ఇద్దరు నేతలు బిఆర్ఎస్ పార్టీని వీడి ప్రస్తుతం ఇద్దరు ఇకరు బిజెపి మరోకరు కాంగ్రేస్ పార్టీ తరపున పోటి చేస్తున్నారు. బిఆర్ఎస్ అభ్యర్ది కాసాని మాత్రం గతంలో జిల్లా పరిషత్ చైర్మన్‌గా పనిచేశానని, బిసిల ఐక్యతకు తాను ఎంతగానో పాటుపడ్డానంటూ ప్రచారం చేశారు. చేవెళ్ల పార్లమెంట్ పనిధిలోని బిఆర్ఎస్ నాయకులు సహకారం కూడ సక్రమంగా లభించడంలేదు. బిఆర్ఎస్ అభ్యర్ది కాసాని మాత్రం అంత ప్రభావం చూపడంలేదు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని నాయకులు కార్యకర్తలు చాలా మంది కాంగ్రేస్, బిజెపిలోనే చేరుతున్నారు. తప్పా బిఆర్ఎస్ వైపు కన్నేత్తి చూపడంలేదు. రాష్టంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలో ఉందని నేతలు ప్రతి ఒక్కరు తాము ఎదో పదవులను అశించి కాంగ్రేస్ పార్టీ అభ్యర్ది గెలపుకు పనిచేస్తున్నారు. 2009లో చేవెళ్ల ఎంపిగా కాంగ్రేస్ పార్టీ నుండి పోటి చేసిన సూదిని జైపాల్‌రెడ్డి విజయం సాధించారు. అప్పుడు కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. ప్రస్తుతం కాంగ్రేస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి చేవెళ్ల ఎంపిగా కాంగ్రేస్ అభ్యర్ది గడ్డం రంజీత్‌రెడ్డి విజయం సాధించడం ఖాయమన్న దీమాలో ఉన్నారు.కాంగ్రేస్ పార్టీ ఆరు గ్యారంటీలు అమలు చేయడంతో పాటు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని సిఎం రెవంత్‌రెడ్డి హమి ఇవ్వడంతో కాంగ్రేస్‌కు కలిసి వస్తుందని బావిస్తున్నారు.కొండ విశ్వేశ్వర్‌రెడ్డికి తన సోంత నియోజకవవర్గం అభ్యర్దిగా గుర్తింపుతో పాటు గతంలో ఎంపిగా పని చేశారు. గతంలో కాంగ్రేస్ అభర్దిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ప్రస్తుతం బిజెపి అభర్దిగా పోటీ చేస్తున్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో 7నియోజకవర్గాలున్నాయి. మహేశ్వరంలో మహిళలు 2,71,055, పురుషులు 2,84,986, ఇతరులు 69, మొత్తం ఓటర్లు 5,56,110 మంది ఉన్నారు. రాజేంద్రనగర్‌లో మహిళలు 2,88,775, పురుషులు 3,10,971, ఇతరులు 38, మొత్తం 5,99,784 మంది ఉన్నారు. శేరిలింగంపల్లిలో మహిళలు 3,52,103, పురుషులు 3, 95,510, ఇతరులు 144, మొత్తం 7,47,757 మంది ఉన్నారు. చేవెళ్లలో మహిళలు 1,33, 325, పురుషులు 1,35,335, ఇతరులు 9, మొత్తం 2,68,669 మంది ఉన్నారు. పరిగిలో మహిళలు 1,32, 839, పురుషులు 1,33,625, ఇతరులు 9, మొత్తం 2,66,273 మంది ఉన్నారు. వికారాబాద్‌లో మహిళలు 1,16, 647, పురుషులు 1,15,019, ఇతరులు 13, మొత్తం 2,31,679 మంది ఉన్నారు. తాండూరులో మహిళలు 1,25,614,పురుషులు 1,18,228, ఇతరులు 8, మొత్తం 2,43,850 మంది ఉన్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో మహిళలు 14,20,158,పురుషులు 14,93,674, ఇతరులు 290, మొత్తం 29చ,14,122 మంది ఓటర్లున్నారు.చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో ముగ్గురు కాంగ్రేస్ శాసన సభ్యులు, నలుగురు బిఆర్ఎస్ శాసన సభ్యులున్నారు.చేవెళ్ల నియోజకవర్గంలోని బిఆర్ఎస్ దాదాపుగా అందరు కాంగ్రేస్ పార్టీలో చేరారు. చేవెళ్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ నాయకులు నామ మాత్రంగా ప్రచారం చేస్తున్నారు. బిజెపి పార్టీకి ఒక్క శాసన సభ్యుడు లేకుండా కూడ పార్లమెంట్ ఎన్నికల్లో గట్టి పోటిని ఇస్తున్నారు. చేవెళ్ల పార్లమెంట్‌లో బిజిపి అభ్యర్ది కొండ విశ్వేశ్వర్‌రెడ్డి,కాంగ్రేస్ అభ్యర్ది గడ్డం రంజీత్‌రెడ్డిల మధ్య తీవ్ర పోటీ నెలకోంది. చేవెళ్ల పార్లమెంట్ పరిధి లోని ఓటర్లు ఎవరికి పట్టం కట్టనున్నారో వెచి చూడాల్సిందే.

## ఎన్నికల ఫలితాలే.. పంచాయతీ రిజర్వేషన్లకు ఆధారం

**యాచారం మే11,ప్రభాతవార్త :** కెసిఆర్ పదేళ్ల పాలనలో 2018-2024 పది సంవత్సరాలు ఒకే రిజర్వేషన్ తీసుకువచ్చి చట్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్న తరుణంలో వచ్చే పంచాయతీ ఎన్నికలలో లోక్ సభ ఎన్నికల్లో అధిక మెజార్టీతో స్థానాలను గెలిస్తే మార్పు ఉండదని కాంగ్రెస్ బలం తగ్గితే మార్పు చేసే అవకాశం ఉందని విశ్లేషకులు రాజకీయ నాయకులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్‌లు పదవీకాలం ముగియడంతో నాలుగు నెలలుగా గ్రామపంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతుందని దీంతో అభివృద్ధికి ఆటంకంగా మారిన తరుణంలో అతిత్వరలో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు. రిజర్వేషన్ల మార్పు చేర్పులపై ప్రస్తుతం సర్పంచ్‌లు తాజా మాజీ అందరూ మారో మారు సర్పంచ్‌లుగా గెలిచేందుకు తప్పిస్తున్నట్లు తెలుస్తుంది. పదేళ్లు దూసుకుపోయిన బీఆర్ఎస్ ప్రభుత్వం నుండి తాజా మాజీలు ఒకరు ఒకరుగా కాంగ్రెస్ పార్టీలో చేరి భవిష్యత్తు కార్యచరణ చేపడుతున్నట్లు తెలుస్తోంది. నిజమైన క్రియాశీలి కార్యకర్తలు అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా భావించి గెలుపే లక్ష్యంగా పనిచేసిన వ్యక్తులు కొత్త వ్యక్తులు వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో అక్కడక్కడ గ్రామాలలో రెండు గ్రూపులుగా ఏర్పడే అవకాశం ఏర్పడిందని తమ స్థానాన్ని కోల్పోతున్నట్టు భావిస్తున్నారు. కాంగ్రెస్ అంటే కోట్లాటలు పంచాయతీలని భావించే వారికి సమన్వయం లోపంతో అధికార పార్టీలోకి వచ్చి చేరాలని తపనతో రోజురోజుకు పార్టీ బలోపేతం అవుతున్న గ్రూపుతగాదలకు మరింత ఆజం పోసే అవకాశం ఉందని సమన్వయం కుదిరిచ్చే నాయకులు అవసరం ఉందని వారు భావిస్తున్నారు. ఇప్పటికే నల్లవెల్లి, నందివనపర్తి, యాచారం, మాల్ ,తక్కలపల్లి, కొత్తపల్లి,నజ్దిక్ సింగారం,చౌదరిపల్లి, గ్రామాలలో అధికార పార్టీలో కాంగ్రెస్ అభ్యర్థులు పోటికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. లోక్ సభ ఎన్నికలలో అధికార పార్టీకి ఆదిత్య మెజార్టీతో సీట్లు వస్తేనే 2018 చట్టం ఉంటుందని లేకుంటే రిజర్వేషన్లు పూర్తిగా మార్చే అవకాశం ఉందని రాజకీయ విశ్వేషకులు భావిస్తున్నారు. రిజర్వేషన్లు మారితే ఎవరికి,మారకపోతే ఎవ్వరికి లాభం అని కోణంలో ఆశావహులు ఆలోచనలు చేస్తున్నారు. జూలైలో స్థానిక ఎన్నికలు జరిగా అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆశావాహులు ఎంతో ఉత్సాహంగా రోజురోజుకు తమ క్యాడర్‌ను బలపేతం చేసుకుంటూ కార్యచరణ చేపడుతున్నట్లు తెలుస్తోంది. రాజకీయ మన్నా భవిష్యత్తులో మనం అనుకున్నట్లు ఏమి జరగవు ఎన్నో యాస ప్రయాసలు చేస్తే తప్ప విజయం వైపు ఉంటుందని గ్రామీణ ప్రాంతాలలో డబ్బులకు కొంతమంది తలవబడి పార్టీకి నమ్ముకుని కొంతమంది వ్యక్తిని గుర్తించుకోండి ఓట్లు వేస్తారని రాజకీయ నాయకులు అన్ని ఆచితూచి సమన్వయంతో ఆలోచన చేస్తే తప్ప విజయం సాధించలేదని విశ్లేషకులు భావిస్తున్నారు.






ఇటాచీతో మట్టిని ట్రాక్టర్‌లో నింపుతున్న దృశ్యం

## అక్రమాల జోరు.. అధికారులు ఇటురారు

### అనుమతులు ఒకచోట.. తరలింపు మరోచోటికి.. అక్రమాలలో అధికార పార్టీ నాయకులు మొద్దు నిద్రలో ఇరిగేషన్ శాఖ అధికారులు

**బషీరాబాద్, మే 11, ప్రభాతవార్త:** పెద్దచెరువులో పూడిక తవ్వకాలకు అనుమతులు పొందిన కొంతమంది అక్రమార్కులు చెరువు పూడికను కర్ణాటకకు తరలిస్తున్న సంఘటన గత కొన్ని రోజుల నుంచి నిర్విరామంగా కొనసాగుతుంది. బషీరాబాద్ మండల పరిధిలోని నవాంద్గి గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. నవాంద్గి చెరువులో పూడిక తవ్వకాలకు అనుమతులు పొందిన 16మంది చెరువు పూడికను అక్రమంగా కర్ణాటకకు



ట్రాక్టర్‌లో కర్ణాటకకు మట్టిని తరలిస్తున్న దృశ్యం

తరలిస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు.ఇరిగేషన్ శాఖ నిబంధనలకు విరుద్ధంగా పెద్దచెరువులో పూడిక తవ్వకాలు జరుగుతున్నాయని అన్నారు. రానున్న రోజుల్లో రైతులకు సాగునీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి తలెత్తుందని వాపోతున్నారు. అనుమతులు పొందిన 16 మంది తమ పొలాల్లో పూడికను వేసుకోవడమే కాకుండా రూ.1500 నుంచి 2000 వరకు ఒక ట్రాక్టర్ చొప్పున కార్ణాటకకు తరలిస్తున్నారని అన్నారు. అనుమతులు ఇచ్చిన అధికారులు చెరువును సందర్శించి అక్రమంగా పూడికను కర్ణాటకకు తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ఘట్‌కేసర్‌లో కలుసుకున్న బిజెపి, బీఆర్ఎస్ నాయకులు

## ఎన్నికల ప్రచారానికి తెర.. ప్రలోభాలు షురూ

**ఘట్‌కేసర్, మే 11, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి శనివారం సాయంత్రంతో తెరపడింది. మల్కాజ్‌గిరి ఎంపీ స్థానానికి 22 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా ప్రధానంగా బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్థుల మధ్యనే పోటీ నెలకొంది. ఆయా పార్టీల అభ్యర్థులకు మద్దతుగా ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, మండలంలో నాయకులు, కార్యకర్తలు హోరాహోరీగా ప్రచారం నిర్వహించారు. ఎండలు మండుతుండటంతో నాయకులు ఉదయం, సాయంత్రం సమయాల్లో ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకొని ఓట్లు అభ్యర్థిస్తున్నారు. బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో బిజెపి అధ్యక్షులు విప్పర్ల హనుమాన్, బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైఎస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి సునీతరెడ్డికి మద్దతుగా మున్సిపల్ చైర్‌పర్సన ముళ్ల పావని జంగయ్యాయాదవ్, కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్‌ల ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, ఆయా పార్టీల నాయ కులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఘట్‌కేసర్‌లో అంబేద్కర్ చౌ రస్తాలో బీఆర్ఎస్ పార్టీ కార్నర్ మీటింగ్ చేయగా ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆలస్యంగా పాల్గొనగా బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ర్యాలీ నిర్వహిస్తుడంగా ఆయనను పలు వురు బీఆర్ఎస్ నాయకులు కలసుకొని ఆలింగనం చేసుకోవడం విశేషం. ఘట్‌కేస ర్‌లో ముస్లీంలు మస్జీదులలో ప్రత్యేక ప్రార్థనలు చేయగా బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విచ్చేసి ముస్లీం సోదరులను కలుసుకొని ఓట్లు అభ్యర్థించారు. ఆయా పార్టీల అభ్యర్థులు తమ గెలుపుకోసం పని చేస్తున్న బూత్ స్థాయి నాయకులకు, కౌన్సిలర్లకు డబ్బులు అందించడంతో పంపకాలు కొనసాగుతున్నాయి. ఎన్నికలకు ఇంక ఒక రోజు ఉండటంతో శనివారం పార్టీలు చివరి ర్యాలీలు, రోడ్‌షోలు నిర్వహిం చారు. మహిళలు ప్రచార కార్యక్రమాలల్లో పాల్గొన్నందుకు ఒక్కరికి రూ.300ల చొప్పున పంపిణీ చేశారు.

## కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు తగవు

### చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



విలేకరులలో మాట్లాడుతున్న బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**వికారాబాద్, మే11, ప్రభాతవార్త:** చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. శనివారం అయన వికారాబాద్ జిల్లా కేంద్రంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీతో పాటు ఆ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఆయన ఎన్ని కుట్రలు చేసినా చేవెళ్ల ప్రజలంతా కులమతాలకు అతీతంగా తనకు మద్దతుగా నిలుస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. తన పేరిట పది మంది అభ్యర్థులన ు నిలబెట్టి ప్రజల ను అయోమయానికి గురి చేయాలని చూస్తున్నాడని, రంజిత్ రెడ్డి కుట్రల ు చేవెళ్ల ప్రజలు సమర్థవంతంగా తిప్పికొడతారని చెప్పారు. రాష్ట్రంలో 12 సీట్లలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు విజయం సాధించబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. వికారాబాద్‌లో నిర్వహించిన అమిత్ షా సభ విజయవంతం అయిందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. మే 13న ప్రజలంతా స్వచ్ఛందంగా తరలి వచ్చి ఈవీఎం మిషన్ పై 2వ స్థానంలో ఉన్న కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తన ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ మీడియా సమావేశంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, బిజెపి జిల్లా అధ్యక్షుడు కే.మాధవరెడ్డి, నియోజకవర్గ కో ఆర్డినేటర్ వడ్ల నందు, నాయకులు శ్రీధర్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

**కడ్తాల్,మే 11 ప్రభాతవార్త :** మండల పరిధిలోని సలార్పూర్, నార్లకుం ట గ్రామాలలో మృతి చెందిన మృతుల కుటుంబాలకు జర్పుల రాధాకృ ష్ణ చారిటబుల్ ట్రస్టు రూ. 10 వేల ఆర్థిక సాయం అందించింది. సలార్పూర్ గ్రామానికి చెందిన అంగోత్ గొట్యా మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న గ్రామీణ అభివృద్ధి స్టాండింగ్ కమిటి జిల్లా సభ్యులు, కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్, స్థానిక నాయ కులతో కలిసి బానోత్ ఖిమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గొట్యా మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదుపరి గొట్యా కుటుంబ సభ్యులకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ. 5వేల ఆర్థిక సాయం అందించారు. అనంతరం సలార్పూర్ గ్రామానికి చెందిన అంగోత్ గొట్యా కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సాయం అందించింది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ప్రియా రమేష్, మాజీ ఎంపిపి స్వారీ పంతు నాయక్‌లు, సంతోష్, సేవ్య నాయక్, రాములు, శివరాం, జైపాల్, రవి, శ్రీను, జగన్,రవి, గోపాల్ నాయకులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబాలకు సహాయం అందజేస్తున్న దశరథ్‌నాయక్



## మృతుల కుటుంబ సభ్యులకు శ్రీనివాస్‌యాదవ్ పరామర్శ

**తలకొండపల్లి, మే 11, ప్రభాతవార్త:** ఇటీవల వెల్జాల్ గ్రామశివారులో జరిగిన రోడ్డుప్రమాదంలో మృతి చెందిన బైరపాక పరుశరాములు కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివా స్‌యాదవ్ పరామర్శించి 5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు అడ్వకేట్ ఆంజనేయులు గౌడ్ లక్ష్మీనారాయణ గౌడ్, నిరంజన్ మల్లేష్ వెంకటయ్య దస్తగిరి బాలస్వామి భాస్కర్ బుచ్చయ్యశ్రీరామ్ రమేష్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### తలకొండపల్లి మండల పరిధిలో...

తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్‌పల్లి గ్రామానికి చెందిన పట్టే బల్ర లింగయ్య మృతి చెందడంతో శినివారం గ్రామ బిఆర్ఎస్ కార్య కర్తలు అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. లింగయ్య భార్య యాదమ్మ కుమారుడు రాజును పరామర్శించి 3000వేల ఆర్థిక సాయం అందజేశారు. లింగయ్య మృతి చెందడం కుటుంబానికి తీరనిలో టు అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ నరేష్ గ్రామ నాయకులు దరువుల శంకర్ సత్యనారాయణ గౌడ్ మార్చ్ మల్లయ్య రాజు రజనీకాంత్ కృష్ణయ్య రామస్వామి ఉన్నారు.

# రాష్ట్రంలో 14 సీట్లలో కాంగ్రెస్ పార్టీ గెలుపు

### టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ



కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మధుయాష్కీ

సైదాబాద్, మే 11 ప్రభాతవార్త: చారిత్రక కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ శనివారంనకాంగ్రెస్ నాయకులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధుయాష్కీ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 14 సీట్లు గెలవాలని దేవున్ని కోరుకోవడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ పాలకుల నియంతృత్వ పాలనకు చరమగీతం పాడిన తెలంగాణా ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టి రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలలో అయిదింటిని అమలు చేయడం జరిగిందన్నారు. ఆగస్టు 15 లోగా రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించడం జరిగిందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో వస్తే దేశ వ్యాప్తంగా పాంచ్ న్యాయ్ గ్యారంటీలను అమలు చేస్తామని రాహుల్‌గాంధీ ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బిజెపి మరోసారి అధికారంలో వస్తే రిజర్వేషన్లు రద్దు కావడం ఖాయమన్నారు. తాము రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని మోహన్ భగవత్ చెబుతున్నారే తప్ప, రిజర్వేషన్లను రద్దు చేయమని ఎందుకు చెప్పడం లేదని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ పాలనలో దళితులకు మూడెకరాల భూమి రాలేదని, రుణమాఫీ జరుగలేదని, 'రావు'ల కాలంలో ప్రజలకు ఏవీ రాలేదని ఆయన విమర్శించారు. అందువల్లే తెలంగాణా ప్రజలు బిఆర్ఎస్‌ను బొంద పెట్టారని అన్నారు. ప్రధాని మోడి చెబుతున్నట్లుగా దేశం వికసిత భారత్ కాలేదని విలపించే భారత్ అయిందన్నారు. బిజెపి అంటే భారతీయ జూటా పార్టీ అని ఆయన విమర్శించారు. బిజెపి కమలం పవ్వు వాడిపోయిందని, వాడిన పవ్వు పూజకు పనికిరాదని, మహిళలు ధరించరని, చెత్త బుట్టలో వేయాలని ప్రజలను కోరారు. హస్తం పేదల నేస్తమని, పేదల పాలిట అభయహస్తమని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 14 సీట్లలో విజయఢంకా మోగిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కార్పొరేటర్ సుజాత నాయక్, కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్, ముద్దగోని రామ్మోహన్‌గౌడ్, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి, లక్ష్మి ప్రసన్న, వజీర్ ప్రకాష్‌గౌడ్, దేరంగుల కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో ప్రజాస్వామ్యం.. రాజ్యాంగ పరిరక్షణకై మేధావుల సదస్సు

### దేశంలో స్వేచ్ఛ.. సమానత్వాన్ని కాపాడే బాధ్యత యువకులు యూనివర్సిటీ విద్యార్థులదే : వక్తలు




సదస్సులో మాట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్, ప్రొ.హారగోపాల్ వేదికపై జంపాల రాజేష్ తధితరులు

తార్నాక, మే 11 ప్రభాతవార్త : దేశంలో స్వేచ్ఛ...సమానత్వాన్ని కాపాడే భాధ్యత యువకులు యూనివర్సిటీ నాయకులపై ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ ఆద్వర్యంలో శనివారం ఓ.యూలో రిసర్చ్‌స్కాలర్ జంపాల రాజేష్ అధ్యక్షతన ప్రమాదంలో ప్రజాస్వామ్యం రాజ్యాంగ పరిరక్షణకై మేధావుల సదస్సు పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి మరో సారి అధికారంలోకి వచ్చినట్లు అయితే రిజర్వేషన్లను తీసివేయడం జరుగుతుందని ఆరోపించారు. అందుకోసం ప్రత్యామ్నాయమైన పార్టీలకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగం ప్రమాదంలో ఉందని ఎస్సీ,ఎస్టీ, ఓబీసీలు ఏకం కావాలని పేర్కొన్నారు. మతం మైనార్టీల పేరుతో బిజేపి మనలను ద్వితీయ పౌరులుగా చూస్తుందన్నారు.ప్రభుత్వ రంగ విద్యా సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేట్ యూనివర్సిటీలకు ప్రోత్సహిస్తారని చెప్పారు. అంబేద్కర్ వారసులుగా రాజ్యాంగాన్ని కాపాడుకోవలసిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈడీ,సీబీఐ లు బిజేపి కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆకలి చావులు లేని ప్రజాస్వామ్య పాలన కావాలని,చదివిన చదువుకుకి తగిన గౌరవం ఇచ్చే దిక్సూచి కావాలని వారు పేర్కొన్నారు. దళిత, గిరిజన, మైనార్టీల హక్కులు కాపాడే వారికే ప్రజలు ఓటు వేయాలని కోరారు. స్వేచ్ఛా...సమానత్వం, సౌభ్రాతుత్వం కాపాడే నాయకులకు మన ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పూపుల్స్ జేఏసీ కన్వీనర్ ప్రొ.హరగోపాల్, ప్రొ.కాశీం, జస్టిస్ చంద్రకుమార్, ప్రొ.కాశీం, హెచ్ఆర్ఎఫ్ బాలరాజ్, గండమల్ల వినోద్ రావు,కేతిరెడ్డి కర్ణాకర్ దేశాయ్‌తో పాటు తెలంగాణ స్టూడెంట్స్ ఫెడరేషన్ నాయకులు వీరమల్లు యాదవ్, పాంపాల రాంబాబు, ఎం.సతీష్, డా.పి.సురేష్ యాదవ్, మామిడి సోమశేఖర్, కె.శేఖర్,ఎం.మహేష్,టి.వెంకటెష్, భరత్, వి.రాజుతో పాటు పలువురు పాల్గొన్నారు.

### కేంద్రంలోని నరేంద్ర మోడీ

# ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం

### తెలంగాణలో బిజెపిని ఓడించాలి : ఎంఐఎం అధ్యక్షులు అసదుద్దీన్ ఒవైసీ



ఎన్నికల బహిరంగ సభలో
ప్రసంగిస్తున్న హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ

చార్మినార్,మే 11 ప్రభాతవార్త : ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ముస్లింలు హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎఐఎంఐఎంకు,తెలంగాణ రాష్ట్రంలోని మిగత 16 పార్లమెంట్ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తెలంగాణలో బిజెపిని ఓడించాలని ఎంఐఎం అధ్యక్షులు,హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ పిలుపు నిచ్చారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు శనివారం పాతబస్తీ ఖిల్వత్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపికి ముస్లింల రిజర్వేషన్ నచ్చుటం లేదని,ఏపి,తెలంగాణలో అమలవుతున్న రిజర్వేషన్లు,సామాజిక, విద్యా పరమైన అన్ని రంగాలలో వెనుకబాటు కారణంగా అమలు చేస్తున్నారని తెలిపారు.హైదరాబాద్‌లో గాలిపటానికి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఆయన ముస్లింలను కోరారు.అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చామని,సార్వత్రిక ఎన్నికలు కావటంతో కాంగ్రెస్‌కు ఎంఐఎం మద్దతు పలుకుతున్నదని అసదుద్దీన్ ఓవైసీ తెలియజేశారు.చైనా దేశం భారత దేశ భామిలోకి చొరబడిందని ఈ విషయంలో బిజెపి ప్రభు త్వం ఎందుకు మౌనంగా ఉందని,ఆంగ్లేయులకు వ్యతిరేకంగా హిందువులు,ముస్లింలు కలసి పోరాటం చేశారని,బిజెపి ఓటు బ్యాంక్ కోసం ప్రజలు మద్య చిచ్చు పెడుతున్నదని ఆయన తెలిపారు.ఎన్నికల్లో బిజెపికి తగిన జవాబు చెప్పనున్నామని, మోదీ ప్రభుత్వం అన్ని రంగాలలోను విఫలమైందని,కాంగ్రెస్ నాయకులు ఫిరోజ్‌ఖాన్,హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థిపై ఆయన పరోక్షంగా విమర్శించారు.చాంద్రాయణగుట్ట నియోజకవర్గం శాసన సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ ఎంఐఎం విద్యా సంస్థలు నెలకొల్పి ఉచితంగా విద్యను అందిస్తున్నదని,అదే విదంగా ఓవైసీ ఆసుపత్రి, అస్రా ఆసుపత్రలను ఏర్పాటు పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శ్రీ రామ చంద్రుడు పేరు మీద ప్రజలలో విభేదాలు కల్పిస్తున్నారని, బిజెపి పాలనలో ఉద్యోగ అవకాశాలు తగ్గి పోయాయని,పప్పులు,బియ్యం,పెట్రోలు ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ఆయన తెలియజేశారు. మేముచనిపోవటానికి సిద్దంగా ఉంటాంగాని ఎవరికి తలవంచమని,మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ కనీసం కాళేశ్వరం ప్రాజెక్టునైనా నిర్మించారని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏమి చేసిందని ఆయన ప్రశ్నించారు.ఈ బహిరంగ సభలో ఎంఐఎం ఎమ్మెల్యేలు మహ్మద్ ముబీన్,మీర్ జుల్ఫికర్ అలీ,మాజిద్ హుస్సేన్,మెహారాజ్ హుస్సేన్,మా.ఈ శాసన సభ్యులు మహ్మద్ ముంతాజ్ ఖాన్,సయ్యద్ అహ్మద్ పాషా ఖానరది,ఎమ్మెల్సీలు అఫెంది,రెహ్మాత్ బేగ్‌తో పాటు పాతబస్తీకి చెందిన పలువురు ఎంఐఎం కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవం



వీర భద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఇంటిలిజెన్స్ ఏసిపి రుద్ర భాస్కర్ దంపతులు

చార్మినార్,మే 11 ప్రభాతవార్త : పాతబస్తీ కేశవగిరిలోని శ్రీ భ్రమరాంబ సమేత చెన్న మల్లిఖార్జున స్వామి దేవాలయం ఆవరణలో శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి మందిరం వార్షికోత్సవం వైభంగా జరిగింది. మందిరంలో జరిగిన శ్రీ వీరభద్ర స్వామి కళ్యాణం మహోత్సవంలో జంట నగరాలలోని పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి పల్లకి ఊరేగింపు కన్నుల పండువగా కొనసాగింది.ఈ కార్యక్రమంలో ఇంటిలిజెన్స్ ఏసిపి రుద్ర భాస్కర్ కుటుంబ సభ్యులు,జిహెచ్ఎంసి చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న నాయక్,మందిరం నిర్వాహకులు కోటీ హరీష్ కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కాపుల అభ్యున్నతికి సహకరించాలి

ఎల్.బి.నగర్, మే 11 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాపుల అభ్యున్నతి కోసం సహకరించాలని కాపు సంక్షేమ సేన నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కాపుల సమస్యలు పరిష్కరించడంతోపాటు కాపుల సంక్షేమానికి కృషి చేయాలని కోరుతూ శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కాపు సంక్షేమ సేన నాయకులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని శాలువాతో సన్మానించారు.




విద్యార్థులను అభినందిస్తున్న డాక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు

## విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి

మలక్‌పేట, మే 11 ప్రభాతవార్త: విదా ్యరు ్థలకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని అనిబిసెంట్ ఉమెన్స్ కళాశాల సెక్రటరీ డాక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి పేర్కొన్నారు. దిల్‌సుక్‌నగర్‌లోని కళాశాలలో ప్లేస్‌మెంట్, సక్సెస్ మీట్, సిగ్నేచర్ డేను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన సుమారు 350 మంది విద్యార్థులకు వివిధ బహుళ జాతి కంపెనీలు, పలు సంస్థలలో ఉద్యోగ అవకాశాలు లభించాయని, వారందరికి జాబ్ ఆఫర్ లెటర్లు అందించడం జరిగిందన్నారు. సీనియర్ హెచ్‌ఆర్ మేనేజర్ సిహెచ్ మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలను చదవడంతోపాటు అన్ని అంశాలపై అవగామన పెంపొందించుకోవాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని కొత్త అంకురాలపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఉద్యోగావకాశాలు లభించిన విద్యార్థులను వారు ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజవల్లి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ స్థాయిలో భారత్‌కు గుర్తింపు తెచ్చింది మోడీయే..

ముషీరాబాద్, మే 11, ప్రభాతవార్త: ప్రపంచస్థాయిలో భారత్‌కు మంచి గుర్తింపు తెచ్చింది మోడీనేనని బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు గానుగంటి సూర్యనారాయణ శర్మ అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారం ముగింపులో భాగంగా ముషీరాబాద్‌లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. దేశం కోసం బీజేపీ మళ్లీ అధికారంలోకి రావాలని, సికింద్రాబాద్ లో బీజేపీ జెండా ఎగురవేయటమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాబు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## నాగోల్‌లో ఒబిసి నాయకుల సమ్మేళనం

ఎల్.బి.నగర్, మే 11 ప్రభాతవార్త: ఓబిసి సామాజిక సమ్మేళనం శనివారం శుభం కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించారు. రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా ఈటల జమున, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఆఫీస్ సెక్రటరీ దేశభక్తుల సుధా, ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేందర్‌యాదవ్ హాజరైజన నాయకులు కార్యకర్తలకు దిశనిర్దేషణ చేశారు. ఎన్నికలలో అవలంబించాల్సిన విధి విధానాల గురించి సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఓబిసి మోర్చా కన్వీనర్ పోల్కం ప్రశాంత్‌ముదిరాజ్ నాయకులు పారసాని వెంకటేష్, కాటా సురేష్‌కిరణ్, కృష్ణ, రాముయాదవ్, పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

మలక్‌పేట, మే 11 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రముఖ సంఘ సేవకులు, గ్రీన్‌హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు నాచం సుధాకర్ పేర్కొన్నారు. మలక్‌పేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్నికల రోజును ఒక సెలవు దినంగా కాకుండా ఒక పండుగల భావించి ప్రతిఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు వేయాలని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ తమ ఓటు వేయడంతోపాటు తమ బంధుమిత్రులకు, సన్నిహితులకు అందరికీ ఓటు విలువ తెలియజేయడంతోపాటు ఓటు వేయాలని చెప్పాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగం మనకు ఇచ్చిన గొప్ప ఆయుధం ఓటు హక్కు అని దానిని వృధా చేసుకోవద్దని కోరారు. ఓటు మన ఆయుధమని, ఒక బాధ్యత కలిగిన పౌరుడిగా మన ఓటును వినియోగించుకుని ప్రజలకు మేలు చేసే సరైన వ్యక్తిని ఎన్నుకోవాలని పేర్కొన్నారు. ప్రజలందరూ ఓటు వేసి పోలింగ్ శాతాని న్ పెంచాలని అందరికీ విజ్ఞప్తి చేసారు.

## పోలింగ్ సిబ్బందికి మూడవ విడత ర్యాండమైజేషన్ పూర్తి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 11, ప్రభాతవార్త : మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సందర్భంగ పోలింగ్ సిబ్బందికి సంబంధించి మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల సాదారణ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా, జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్‌లు పూర్తి చేశారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని ఎన్ఐసి హాల్‌లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంకు సంబంధించి ఎన్నికల నిబంధనల ప్రకారం పారదర్శకంగ ఎన్ఐసి స్టాఫ్ట్ వేర్ వినియోగిస్తూ ఆన్‌లైన్‌లో పోలింగ్ సిబ్బందికి సంబంధించిన మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేయటం జరిగిందన్నారు. ఈ సందర్భంగ ఎన్నికల అధికారి గౌతమ్ మాట్లాడుతూ మేడ్చల్, మల్కాజ్‌గిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్ నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 2425 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మూడవ విడత ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయటం జరిగిందని జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతమ్ పేర్కొన్నారు. ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు 2,860టీమ్స్ ఏర్పాటు చేశామని అన్నారు. పోలింగ్ సిబ్బందికి మూడవ విడత ర్యాండమైజేషన్ కేటాయింపు ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. 2425పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు, వీటికి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఓపిఓలను కేటాయించామన్నారు.

## మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న నాట్య ప్రదర్శనలు

ఉప్పల్, మే 11 ప్రభాతవార్త: ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం అభినయ కూచిపూడి కళాక్షేత్రం నాట్య గురువర్యులు శ్రీమతి పావని శ్రీలత గారి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. విన్నపాలు వినవలె, దశావతార శబ్దం, రామాయణ శబ్దం, మీనాక్షి పంచరత్న, జయ జయ రామనాధ, ప్రాణవాకారం, సూర్యాష్టకం, తిల్లాన, దశావతర కృష్ణం భజే మొదలైన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. అంజనా, భాను శ్రీ రాగిణి, శరణ్య, సంజన, సహస్ర, ప్రజ్ఞ, శ్రీలేఖ, జాహ్నవి, సాయి రోషిని, రిషిక, షాలిని శ్రీ, ప్రణతి, కామేశ్వరి, ప్రవల్లిక, హేమలత, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## భక్తిశ్రద్ధలతో సూర్యప్రభ వాహన సేవ

### భక్తుల కొంగుబంగారం.. భక్తిశ్రద్ధలతో సూర్యప్రభ వాహనసేవ



ఉత్సవ విగ్రహాలకు అభిషేకం చేస్తున్న పండితులు

ఎల్.బి.నగర్, మే 11 ప్రభాతవార్త: కోరిన కోరికలు తీర్చి భక్తుల కొంగుబంగారంగా పిలవబడుతున్న అష్టలక్ష్మి దేవాలయం బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మూడవరోజు శనివారం దేవాలయం బ్రహ్మోత్సవాలలో భాగంగా ద్వారాతోరణం, ధ్వజకుంభారాధన, హోమం, ఆరాధన, మూలమంత్ర హోమం, ఉత్సవమూర్తులకు అభిషేకాలు, పూర్ణాహుతి, సూర్యప్రభ వాహనసేవ, చంద్రప్రభ వాహనసేవ, మూలమంత్ర ఆహ్వానము, శ్రీనరసింహేష్ఠి, ఎదుర్కోలు, తదితర కార్యక్రమాలు వేద బ్రాహ్మణుల మంత్రం మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆర్కేపురం డివిజన్ వాసవికాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో 28వ ఇష్టిసహిత బ్రహ్మోత్సవాలు వేలాదిమంది భక్తుల కోలాహలం మధ్య ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా వందలాదిమంది భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, దేవాలయ చైర్మన్ సోమా సురేష్, ఫౌండర్ చైర్మన్ గౌరిశెట్టి చంద్రశేఖర్‌గుప్త, ప్రధానకార్యదర్శి గంప జగన్, కోశాధికారి అయ్యిత అంజయ్యగుప్త, నాగమల్ల శ్రవణ్‌కుమార్, మ్యాడం సుధాకర్‌గుప్తా, దామోదర్‌గుప్తా, బ్రహ్మోత్సవాల కమిటీ కన్వీనర్ బొగ్గారపు రవీంద్రకుమార్, అడ్వైజర్ అరుణ్‌కుమార్, స్పెషల్ ఇన్వైట్ చిలుక ఉపేందర్‌రెడ్డి, దాచేపల్లి శ్రీనివాస్,శ్రవణ్‌గుప్తా, ఉమాపతి, గౌరీశంకర్, శ్రీధర్ తమన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసికార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### -ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి థామస్‌రెడ్డి



ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందిస్తున్న ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి థామస్‌రెడ్డి

చిక్కడపల్లి,మే 11 ప్రభాతవార్త: ఆర్టీసి కార్మికులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా సిఎం రేవంత్‌రెడ్డితో చర్చించేలా కృషిచేస్తానని ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి అన్నారు. ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి థామస్‌రెడ్డి నేతృత్వంలో టిఎంయు అధ్యక్షుడు ఎఆర్.రెడ్డి, వర్కింగ్‌ప్రెసిడెంట్ కమలాకర్‌గౌడ్, ముఖ్యసలహాఆరు బోయపల్లి యాదయ్య, చీఫ్ వైస్‌ప్రెసిడెంట్ జిపిఆర్.రెడ్డి, ఐఎన్‌టియుసి నాయకుడు హనుమంతుమూదిరాజ్ తదితరులు నరేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. పార్లమెంట్‌ఎన్నికల ప్రక్రియపూర్తయిన వెంటనే సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానన్నారు. ఇందుకు ప్రతిఫలంగా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం తామంతా అండగ నిలుస్తామని థామస్‌రెడ్డి అన్నారు.

## ప్రతి రంగంలో తిరుగులేని మహిళా శక్తి

### -ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు



పురస్కారాలను ప్రదానం చేస్తున్న ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు

చిక్కడపల్లి, మే 11 ప్రభాతవార్త: మహిళాశక్తి ప్రతి రంగంలో తిరుగులేదని ప్రముఖ సినీదర్శకుడు రేలంగి నరసింహారావు అన్నారు. శుక్రవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గనసభలో సుబ్బుమ్యూజిక్ అకాడమి అధినేత, ప్రముఖ గాయకుడు శ్రీధరం రామసుబ్రహ్మణ్యం నిర్వహణలో శ్రీధరం హైమావతి, రాఘవయ్య సంస్మరణ కార్యక్రమంలో భాగంగా 'నారీశక్తి పురస్కారాల' ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన రేలంగి నరసింహారావు పురస్కారాలను ప్రముఖ సినీనటుడు ప్రదీప్, వంశీ సంస్థల అధినేత డాక్టర్ వంశీ రామరాజులతో కలిసి ప్రదానం చేసి ప్రసంగించారు. తల్లిదండ్రులు, గురువులు, జీవితగమనానికి మూర్గదర్శకులు అని అన్నారు.ప్రముఖ నటుడు ప్రదీప్ మాట్లాడుతూ విఖ్యాత నటుడు అక్కినేని చెప్పినట్లు కొందరికి పాపులారిటీ వస్తే మరికొందరిలో నిజమైన టాలెంట్ ఉంటుందని, అలాంటి పురస్కారాలు అందుకున్న గాయనీమణులు అని కొనియాడారు. ప్రత్యక్షంగా ప్రేక్షకుల ముందు వేదికపై దైర్యంగా పాడటం అంత సులువు కాదని, వారు సంగీత సరస్వతులు అని అన్నారు. డాక్టర్ వంశీ రామరాజు, ఈలపాట రోజా, విక్టరీ వీల్స్ అధినేత అనిత, ఎల్‌సి.రావు తదితరులు పాల్గొన్నారు. ముందు నిర్వాహక సంస్థ అధ్యక్షురాలు ప్రసన్నలక్ష్మి స్వాగతం పలుకగా తొలుత సంస్థ స్థాపకుడు రామసుబ్రహ్మణ్యం నిర్వహణలో గాయనీ గాయకులు సురేఖ, మధిర, భువనేశ్వరి, త్రినాథరావు తదితరులు పాల్గొనగా అలనాటి మేటి సినీ పాటలు మధురంగా గానం చేయగా తులసీరామ్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## సేవ చేసే వారికి గుర్తింపు లభిస్తుంది: సుధాకర్

ఎల్.బి.నగర్, మే 11 ప్రభాతవార్త: మంచి మనస్వి, సేవా తపస్వి, నిస్వార్థంగా సమాజహితం కోసం పని చేసినవారే నిజమైన నాయకులు అని ఆకృతి సంస్థ అధ్యక్షుడు సుధాకర్ పేర్కొన్నారు. నాగోల్‌లోని ఉప్పల ఫౌండేషన్ కార్యాలయంలో అక్షయ తృతీయను పురస్కరించకుని ఉప్పల ఫౌండేషన్ ద్వారా అర్హులైన ఎందరో పేద యువతీ, యువకులకు సహాయసహకారాలు అందిస్తున్న తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తను ఆకృతి పక్షాన శనివారం సత్కరించి జ్ఞాపకను అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ గత పాతికేళ్ళుగా నిరుపేద యువతీ యువకుల వివాహాలకు మంగళ సూత్రాలు, మెట్టెలు, నూతన వస్త్రాలు శ్రీనివాస్‌గుప్త వితరణ, వికలాంగులకు వీల్ చైర్స్ అందించడం పట్ల ప్రశంసించారు. ఆర్థికంగా వెనుకబడిన ఒక మెరిట్ విద్యార్థిని గుర్తించి ఉన్నత చదువులకు అయ్యే ఖర్చంతా భరిస్తూ, ఇప్పటి వరకూ పాతిక మంది విద్యార్థులు ఈ ఫౌండేషన్ ద్వారా లబ్ధి పొదండం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. రాజకీయాలు చేస్తూనే సేవా కార్యక్రమాలు కూడా చేయడం శ్రీనివాస్ గుప్తా ప్రత్యేకత అన్నారు. గౌరవఅతిథి సంఖ్యా శాస్త్ర నిపుణులు దైవజ్ఞశర్మ మాట్లాడుతూ ఉప్పల శ్రీనివాస్, యువకుడిగా ఉన్నప్పటి నుంచే నాయకత్వ లక్షణాలు ఉన్నాయని దానికి తోడు అనేక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించి ఆదారాభిమానాలు పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయఅతిథిగా ప్రముఖ సినీకవి డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ, మదర్‌థెరిసా ఫౌండేషన్ అధ్యక్షుడు శంకర్, కాంగ్రెస్ మహిళా నాయకులు గౌరీ, పద్మ ఉప్పల ఫౌండేషన్ సబ్యులు పాల్గొన్నారు.

## మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**-రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ మున్సి పాలిటీ, మే11 ప్రభాతవార్త:**
ఈ నెల 13వ తేదీన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో శనివారం జిల్లా కలెక్టర్‌లోని ఎన్ఐసీ మాల్ లో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు మూడవ, తుది ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా ఎన్నికల పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్‌లను కేటాయించినట్లు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సమీర్ మాధవ్ కుర్కోటి సమక్షంలో మెదక్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ ఎన్నికల సిబ్బంది కేటాయింపునకు సంబంధించిన మూడవ రాజ్యండమేజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వర్తించే ఎన్నికల సిబ్బంది జాబితాను పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఆయా జిల్లాల కలెక్టర్లకు అందజేశారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**-జిల్లా ఎన్నికల అధికారి వల్లూరి క్రాంతి**

**సంగారెడ్డి టౌన్, మే 11, ప్రభాతవార్త:**
ఈ నెల 13న జరిగే లోక సభ ఎన్నికలను పురస్కరించుకుని విధుల నిర్వాహణకు నియామకమైన ఉద్యోగులందరూ తమకు అప్పగించిన విధులకు సక్రమంగా నిర్వహించాలని ఎన్నికల జిల్లా అధికారి వల్లూరి క్రాంతి సూచించారు. ప్రిసైడింగ్ అధికారులు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారలు, ఇతర పోలింగ్ అధికారులు తమకు కేటాయించిన డిస్ట్రిబూషన్ కేంద్రాలకు ఉదయం 9గంటలక వరకు రిపోర్టు చేయాలన, రిజర్వ్ పోలింగ్ సిబ్బంది సైతం డిస్ట్రిబూషన్ కేంద్రంలో అందుబాటులో ఉండాలని సూచించారు. విధి నిర్వాహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని వల్లూరు క్రాంతి హెచ్చరించారు.

## పట్టణ కేంద్రంలో పోలీసుల కవాతు



చిన్నశంకరంపేటలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

**చిన్నశంకరంపేట,మే11,ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరు తమ ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలని రామాయంపేట ఇంచార్జి సిఐ రమేష్ సూచించారు. శనివారం నాడు చిన్నశంకరంపేట పట్టణ కేంద్రంలో పోలిసులు కవాతు నిర్వహించారు. విలువైన ఓట్లతో సమాజంలో మార్పు తేవచ్చని ఆయన అన్నారు. ఎస్ఐ నారాయణగౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-13న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్**

**-జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మను చౌదరి**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా జిల్లాలోని ఓటర్లలందరూ విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సూచించారు. ఈనెల 13న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేందుకు 13న ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, కార్యాలయాలు, పరిశ్రమలకు వేతనంతో కూడిన సెలవును ప్రభుత్వం మంజూరు చేసిం దని ఓటు హక్కు ఉన్న ప్రతి ఓటరు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## క్వారీ గుంతలో పడి ఇంటర్ విద్యార్థి గల్లంతు

**కేశంపేట, మే 11, ప్రభాతవార్త:**
కేశంపేట మండల పరిధిలోని పుట్టోని గూడ గ్రామ శివారులో శనివారం ఉదయం క్వారీ గుంతలో ఈతకు వెళ్లి గల్లంతైన కంకర్రాల తండాకు చెందిన మూడవత్ రాజు, సుశీల కుమారుడు నితిన్ (18) ఉదయం 11 గంటలకు ఈతకు వెళ్లి క్వారీగుంతలో మునిగిపోయిన నితిన్ సాయంత్రం రాత్రి 7గంటల వరకు కూడా ఆచూకీ లభించలేదు. గ్రామానికి చెందిన కొందరు యువకులు క్వారీ గుంతలో గాలిస్తున్నారు. గుంతలో నీరు అధికంగా ఉండడంతో నితిన్ ఆచూకీ లభ్యం కాలేదని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వ అధికారులు స్పందించి క్వారీలో నుంచి నీటిని మోటార్ల సాయంతో తోడేస్తే నితిన్ ఆచూకీ లభ్యం కావచ్చని అంటున్నారు.

## ఇందిరమ్మ హయాంలోనే మెదక్ అభివృద్ధి

**-నీలం మధును 50వేల మెజార్టీతో గెలిపించండి**

**-పన్నెండు ఏళ్లు ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించినా నరేంద్రమోడీ తెలంగాణకు ఇచ్చింది ఏమి లేదు**

**-రైతులను పోలీసు బూట్లతో తొక్కించి బలవంతంగా భూములను లాక్కున్న దుర్మార్గుడు వెంకట్ రాంరెడ్డి : సిఎం రేవంత్‌రెడ్డి**



పటాన్‌చెరు రోడ్ షోలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

**పటాన్‌చెరు,మే11,ప్రభాతవార్త:**
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కు మద్దతుగా పటాన్‌చెరు పట్టణంలో నిర్వహించిన రోడ్ షోలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్లు ప్రధాన మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన నరేంద్రమోడీ తెలంగాణకు ఎం ఉద్దరించారని ప్రశ్నించారు. విభజన హామిలలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు ఐటిఐఆర్ ప్రాజెక్టును ప్రకటిస్తే బిజెపి ప్రభుత్వం ఆ ప్రతిపాదనను పక్కన పెట్టిందని విమర్శించారు. ఆ ప్రాజెక్టు తెలంగాణకు ఇచ్చి ఉంటే ఔటర్ రింగ్‌రోడ్డు చుట్టు ప్రక్కల హైదరబాద్ మహానగరం మరింత అభివృద్ధి చెంది లక్షలాది మందికి ఉపాధి దొరికేదన్నారు. పటాన్‌చెరు వరకు మెట్రో, మూసీ ప్రక్షాళనకు నిధులు, వరంగల్‌కు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ బిజెపి ప్రభుత్వం పదేండ్లలో ఎందుకు ఇవ్వలేదో ప్రజలంతా ఆలోచించాలన్నారు. ఇంకా బీఆర్ఎస్ పార్టీ వెంకట్ రాంరెడ్డి పెద ప్రజల భూముల్ని దోచి వేల కోట్లను దోచి తెల్లాపూర్‌లో వందల ఎకరాల సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నారని విమర్శలు గుప్పించారు. సిద్దిపేట కలెక్టర్‌గా పనిచేసే సమయంలో రైతులకు అన్యాయం చేసి 14 గ్రామాల రైతుల్ని పోలీసుల బూట్లతో తొక్కించి బలవంతంగా భూముల్ని లాక్కున్న దుర్మార్గుడు వెంకట్‌రాంరెడ్డి అన్నారు. రైతులకు కంటతడితో ఎమ్మెల్సీ పదవీ దక్కించుకున్న దుర్మార్గుడు వెంకట్‌రాంరెడ్డి మళ్లీ వందల కోట్లు కేసీఆర్‌కు, హరిష్‌రావుకు ఇచ్చి ఎంపీ టికెట్ తెచ్చుకున్నాడన్నారు. ఎమ్మెల్సీ పదవి ఉండగా వెంకట్‌రాంరెడ్డికి ఎంపీ పదవీ ఎందుకు అని ప్రశ్నించారు. వందల కోట్లు ఖర్చు పెట్టి ఎంపీ ఎన్నికల్లో ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తున్నాడని అయితే ప్రజలను ముంచిన సొమ్మును తీసుకొని కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు ఓటేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనలోని వైఎస్సార్ ముఖ్యమంత్రిగా జిల్లా మంత్రిగా దామోదర్ ఉన్న సమయంలోనే ఈ ప్రాంత ఔటర్ రింగ్‌రోడ్ నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి పనులతోనే హైరబాద్‌కు ఐటి కంపేనిలు ఫార్మా పరిశ్రమలు వచ్చాయని వెల్లడించారు. మళ్లీ ఇందిరమ్మ పాలనలో లాగా మెదక్ పార్లమెంట్ అభివృద్ధి చెందాలంటే పేదల కష్టాలు తెలిసిన పేదింటి బిడ్డ నీలం మధుకు ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చామన్నారు. ఢీల్లిలో నీలం మధుకు అవసరం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉందన్నారు. ఎస్సీ వర్గికరణ అంశాన్ని స్వయంగా మంత్రి దామోదర రాజనర్సింహ స్వయంగా పర్యవేక్షిస్తున్నారన్నారు. ముదిరాజ్‌లను బిసి డీ నుండి బీసీ ఏలోకి మార్చే కేసు సుప్రీం కోర్టు పరిధిలో ఉందని, డీల్లీలో ఈ పనులను చక్కపెట్టడానికి నీలం మధును పార్లమెంట్‌కు పంపాలని రేవంత్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మెదక్ పార్లమెంట్ ఎంపీగా నీలం మధును గెలిపిస్తే ఈ ప్రాంతంలో ఐటి ఫార్మ పరిశ్రమలను పెంచి ఈ ప్రాంత భూములను కోకాపేట లాగా ఎకరాకు వంద కోట్లు వచ్చేలా చేస్తానని హామి ఇచ్చారు ఈ ప్రాంతం మళ్లీ అభివృద్ధి బాటలో పయనించాలంటే బీసీ బిడ్డ నీలం మధును అక్కును చేర్చుకొని ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ఇందిర హాయంలోని వచ్చిన పరిశ్రమలతోనే ఈ ప్రాంతం అభివృద్ధి సాధించిందన్నారు. మళ్లీ మెదక్ పార్లమెంట్‌కు మంచి రోజులు రావాంటే నీలం మధ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో ఎంపీగా గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా మంత్రిగా ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి సహకారంతో ఈ ప్రాంత అభివృద్ధికి కష్టపడి ప్రజలకు కావలసిన మౌళిక వసతులను పెంచి మరిన్ని పరిశ్రమలు వచ్చే విధంగా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడుతూ ఈ ప్రాంత బిడ్డగా ఇక్కడ ప్రజల కష్టాలు స్వయంగా తెలునని, మీ ఇంటి బిడ్డనైన నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామి ఇచ్చారు. పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం మున్సిపాలిటీలలో ఆస్తి పన్నును భారీగా పెంచడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యమంత్రి దృష్టికి తిసుకోచ్చారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, టీఎస్ఐఐసీ ఛైర్మన్ నిర్మలతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న మంత్రులు,ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థి నీలం మధు

## విధినిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

**-డబ్బు,మద్యం తరలించే వారిపై ఉక్కు పాదం మోపండి**

**-ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి**

**-సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ**

**హుస్నాబాద్,మే11,ప్రభాతవార్త**
విధినిర్వహణలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట పోలీప్ కమిషనర్ అనురాధ అన్నారు.శనివారం హుస్నాబాద్‌లోని ఆదర్శ(మోడల్) స్కూల్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంను పరిశీలించడంతో పాటు పట్టణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.అనంతరం మల్లెచెట్టు చౌరస్తాలో ఏర్పాటు చేసిన పోలీస్ షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు.అంతకు ముందు స్ట్రాంగ్ రూం వద్ద ఉన్న భద్రత ఇబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చే 72 గంటలు చాలా కీలకం అని,అక్రమంగా మద్యం,డబ్బులు సరఫరా చేస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే అవకాశాలు ఉన్నాయని ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు.చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని విధినిర్వహణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

**-2482 మందితో పటిష్ట బందోబస్తు...**

లోక్‌సభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు జిల్లాలో 2482 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టబందోబస్తు ఏర్పాటు చేశామని ప్రతీ ఓటరు తమ ఓటు హక్కును నిర్భయంగా ఉపయోగించుకోవాలన్నారు.ఈ ఎన్నికలు అధునిక సాంకేతికతో నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇందులో ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్ 11,స్టాటికల్ సర్వేలెన్స్ టీమ్స్11,మోడల్ కండక్ట్ కోడ్ టీమ్స్ 26 టీములు పాల్గొంటున్నాయని సూచించారు.ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1కోటి 66లక్షల 91వేయి 450రూపాయలు సీజ్ చేయడంతో పాటు ఎక్సైజ్ కేసులు 236 నమోదైయ్యాయన్నారు.



పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేస్తున్న కమిషనర్ అనురాధ

**-ఓటు వేయాలని బెదిరిస్తే సమాచారం ఇవ్వండి...**

జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా ఓటు తమకే వేయాలని ఇబ్బందులకు గురి చేసినా, మద్యం,డబ్బులు పంచినా తెలిసిన వారు వెంటనే సంబదిత పోలీస్ స్టేషన్‌కు లేదా 8712667100,100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల జరిగేందుకు అన్ని ప్రణాళికలు పూర్తి చేశామన్నారు.ప్రజా స్వామ్యంలో పోటీ చేసే హక్కు,ప్రచారం చేసుకునే హక్కు అందరికీ ఉందని ప్రచారానికి ఎవరు వచ్చినా గొడవలకు దిగవద్దన్నారు.ఇలాంటి కార్యక్రమాలు చేసపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలవద్ద సైతం పారా మిలటరీ దళాలతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.ఎన్నికలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు ఉన్నా భారత ఎన్నికల సంఘం నూతనంగా ప్రవేశపెట్టిన సివిజిల్ యాప్‌ద్వార,1950 నంబర్లకు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎసిపి వాసాల సతీష్,సీఐ శ్రీనివాస్,ఎలక్షన్ సెల్ ఇన్స్ పెక్టర్ శ్రీధర్‌గౌడ్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్ పెక్టర్ ఎర్రల కిరణ్,హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్ పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు

**-14న ఉదయం 5 గంటల వరకు 144 సెక్షన్ అమలు**

**-ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి : సీపీ అనురాధ**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
జిల్లాలో లోక్‌సభ పోలింగ్‌ను ప్రశాంతవంతమైన వాతావరణంలో నిర్వహించడానికి పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు సీపీ డా॥అనురాధ తెలిపారు. శనివారం అమె మాట్లాడుతూ ఈనెల 13న నిర్వహించే పోలింగ్ కోసం 2482 తో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 1010 పోలింగ్ కేంద్రాలకు గానూ 122 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా, 888 సాధారణ పోలింగ్ కేంద్రాలు గుర్తించడం జరిగిందన్నారు. సరిహద్దు జిల్లాలైన కరీంనగర్, వరంగల్, మెదక్ జిల్లాలకు కొన్ని పోలింగ్ కేంద్రాలు కలిసి ఉన్నాయని తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించడానికి 105 మొబైల్ పార్టీలు, 26 క్విక్ రెస్పాన్స్ టీమ్స్, 6 స్ట్రైకింగ్ ఫోర్స్, 4 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌ను నియమించినట్లు తెలిపారు. ప్రజలు, ఓటర్లు ప్రజాప్రతినిధులు ఎన్నికల నియమాలు పాటించాలని ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రజలు ప్రశాంతవంతమైన వాతావరణంలో ఓట్లు వేయడానికి పోలింగ్ బూత్‌ల లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని జియో ట్యాగింగ్ చేయడం జరిగిందన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 13న పోలింగ్ జరగనుండడంతో జిల్లా పరిధిలోని గ్రామాలలో, పట్టణాల లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా 11న సాయంత్రం 5 గంటల నుంచి 14 ఉదయం 5 గంటల వరకు 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ఏదైనా ఫిర్యాదు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1950కి కాల్ చేయాలన్నారు.

ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు ప్రజలు, ప్రజాప్రతి నిధులు సహకరించాలన్నారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదన్నారు.

## కొమురవెల్లి విద్యుత్ సెక్షన్‌లో అవినీతి కంపు

**-కాసులివ్వనిదే పని చేయడం లేదని ఆరోపణలు**

**-పట్టించుకోని విద్యుత్ అధికారులు**

**చేర్యాల/కొమురవెల్లి, మే 11,ప్రభాతవార్త**
కొమురవెల్లి విద్యుత్ కార్యాలయం(సెక్షన్)లో ఐనాపూర్ గ్రామం జెఎల్‌యంగా విధులు నిర్వహిస్తున్న ఓఅధికారి కాసులివ్వనిదే పని చేయడం లేదని పలువురు రైతులు ఆరోపణలు చేస్తున్నారు.రైతుల నుంచి డబ్బులు రాబట్టెందుకు కిందిస్థాయి సిబ్బంది కాంట్రాక్టర్లను ఉపయోగిస్తున్నారు.అడిగినంత ఇవ్వకపోతే ఏవో కారణాలు చెప్పి కార్యాలయం చుట్టూ కాళ్ళరిగేలా తిప్పుతున్నారని రైతులు,వినియోగదారులు తెలుపుతున్నారు.ప్రజల,రైతుల అవసరాలను ఆసరగా చేసుకుని చేతులు తడపందే పని చేయడం లేదని పలువురు అంటున్నారు.ఇటివల కొమురవెల్లి మండలం ఐనాపూర్ గ్రామానికి చెందిన ఓ నలుగురు రైతులు ఒక ట్రాన్స్‌ఫార్మర్ కావాలని నాలుగు డీడీలు తీసుకున్నారు.నాలుగు డీడీలకు 7స్థంబాలు రాగా అందులో ఒక్కొక్క డీడికి రెండు స్థంబాలు ఇవ్వాల్సి ఉండగా ముగ్గురికి మాత్రమే ఆమొత్తం స్థంబాలను వారి వ్యవసాయ పొలంలో పాతి వెళ్ళడంతో మరోక రైతు తనకు ఒక్క స్థంభం కూడా ఇవ్వలేదని జెఎల్‌యంను సంప్రదించగా నువ్వు డబ్బులు ఇస్తేనే స్థంబాలు వస్తాయి.లేదంటే ట్రాన్స్‌ఫార్మర్,స్థంభాలు రావని తెలపడంతో తనను జెఎల్‌యం ఇబ్బందులకు గురిచేస్తున్నాడని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.ఈ విషయంపై అధికారుల దృష్టికి తీసుకెళ్ళగా ఆయనపై అనేక మంది రైతులు ఈ విధంగా ఫిర్యాదులు చేస్తున్నారని తన తీరును మార్చుకోవాలని తెలిపిన వినడం లేదని తెలిపారు.సంబంధిత అధికారులు ఇలాంటి అవినీతి అధికారిని విధుల్లో నుంచి తొలగించాలని పలువురు రైతులు కోరుతున్నారు.



## బిఆర్ఎస్ ఆత్మస్థైర్యం దెబ్బతీస్తున్న బోగస్ సర్వేలు

**-మోడీకి నీతి లేదు.. రేవంత్‌రెడ్డికి రీతి లేదు**

**-13న జరిగే పోలింగ్‌లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**-మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
బిజెపి, కాంగ్రెస్ రెండు పార్టీలు కలిసి బోగస్ సర్వేలతో బిఆర్ఎస్ అత్మస్థైర్యాన్ని దెబ్బతీయడానికి కుట్రలు చేస్తున్నాయని ప్రజలు, పార్టీ శ్రేణులు తిప్పికొట్టాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అయన స్వగృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బిజెపి, కాంగ్రెస్ నాయకుల మాటలు ఉద్దర మాటలు తప్ప ప్రజలను ఉద్దరించే మాటలు కావన్నారు. 10 యేండ్ల పాటు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపించిందే తప్ప ఒరగబెట్టిందేమిలేదన్నారు. అరు గ్యారెంటీల పేరిట కాంగ్రెస్ పార్టీ రాసి ఇచ్చిన బాండ్ పేపర్ బౌన్స్ అయిందని అందుకే అ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో శిక్ష వేయాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి మాటలుకు రీతి లేదు..ప్రధాని మోడీ మాటలకు నీతి లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పేదలు, రైతుల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ సర్కారు మొండి చెయ్యి చూపి మోసం చేస్తుందన్నారు. కెసిఅర్ హయంలో రైతులు పుట్లకొద్ది వడ్లు పండిస్తే కాంగ్రెస్ పాలనలో రైతులు పుట్టెడు దు:ఖంలో ఉన్నారని అవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అరు గ్యారెంటీల పేరిట అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. రిజర్వేషన్లపై సిఎం రేవంత్‌రెడ్డి మాట్లడడం దెయ్యాలు వేదలు వల్లించినట్లుగా ఉందన్నారు. మాజీ సిఎం కెసిఅర్ 50 యేండ్లలో జరగని అభివృద్దిని 10 యేండ్ల పాలనలో చేసి చూపించారని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి పాలన రివర్స్ గేర్‌లో నడుస్తుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి 5 నెలల పాలనలో 5 యేండ్ల వెనక్కి తీసుకెళ్లారని తెలిపారు. బిజెపి, కాంగ్రెస్ ఫేక్ వీడియోలు, తప్పుడు కథలు నమ్మొద్దన్నారు. ఈనెల 13న జరిగే పోలింగ్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొని ఓటు వేసి పోలింగ్ శాతాన్ని పెంచాలన్నారు. ఓటు విలువ చాల గొప్పదని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు గుండు భూపేష్, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, ఏర్రల్లో శ్రీనివాస్, రాజనర్సు, మోహన్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు

**-జిల్లా ఎన్నికల అధికారి ,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



నర్సాపూర్‌లోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించి పోలింగ్ అధికారులకు సూచనలు ఇస్తున్నజిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తదితరులు

**నర్సాపూర్ మే, 11. ప్రభాతవార్త :**
పోలింగ్ అధికారులు ఈవిఎం యంత్రాలను, పోలింగ్ మెటిరియల్‌ను చెక్ లీస్ట్ ప్రకారం సరిచూసుకొని తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరిలి వెళ్ళాలని జిల్లా ఎన్నికల అధికారి ,జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులకు సూచించారు.శనివారం నర్సాపూర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిభ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించి పోలింగ్ సిబ్బందికి ,అధికారులకు తగుసూచనలు ఇచ్చారు. ఈ సందర్బంగా జిల్లా ఎన్నికల అధికారి ,జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాల్లో పకడ్బందిగా ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు.ఈ మేరకు పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్ళే ప్రతి బస్సుకు జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేశామని తిరిగి రిసిప్షన్ కేంద్రాలకు వచ్చిన తరువాత క్లోజ్ కంటైనర్‌ల ద్వార స్ట్రాంగ్ రూమ్ లకు జిపిఎస్ ట్రాకింగ్ ద్వార తరలిస్తామని తెలిపారు.పోలింగ్ సబ్బంది ఎట్టి పరిస్థితుల్లోను తమకు కేటాయించిన కేంద్రాలలోనే బస చేయాలని ,ఓటు గోప్యతకనుగుణంగాపోలింగ్ కేంద్రంలో కంపార్ట్‌మెంట్, సిబ్బంది, ఎజెంట్లు కూర్చునే విధంగా సిట్టింగ్ ఏర్పాటు చేసుకొని అవసరమైన పారాలను సిద్దం చేసుకొని ఉదయం 5.30 గంటలకు పోలింగ్ ఎజెంట్ల సమక్షంలోమాక్ పోలింగ్ నిర్వహించి క్లియర్ చేయాలని ఆయన సూచించారు.ఈ సారి ప్రతి టెబుల్ దగ్గర ఓట్ల లెక్కింపును సిసి కెమెరాల ద్వార పర్యవేక్షిస్తున్నామని కౌంటింగ్ హాల్‌లో రౌండ్‌ల వారిగా ఫలితాలను రిటర్నింగ్ అధికారి ప్రకటించేలా చూడాలని పోలింగ్ ఎజెంట్లకు తగు వసతులు కల్పించాలన్నారు.ప్రతి నియోజకవర్గానికి సంబంధించి రౌండ్‌ల వారిగా పలితాలను ఎప్పడికప్పుడు ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా కేంద్దంలో పాత్రికేయులకు అందించేలా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి ,జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలోజిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ రాహుల్‌రాజ్ వెంట ఎన్నికల అధికారి ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి,తహాశీల్దార్ లు కమలాద్రి, శ్రీనివాస్‌చారి,ఆంజనేయులు,ఎన్నికల సిబ్బంది తదితరులున్నారు.

## పిడుగుపాటుకు 4 గొర్రెలు మృతి



పిడుగుపాటుకు మృతి చెందిన గొర్రెల దృశ్యం

**నాగల్‌గిద్ద, మే 11, ప్రభాతవార్త:**
మండలంలోని కరస్‌గుత్తి గ్రామంలో పిడుగుపాటుకు 4 గొర్రెలు మృతి చెందిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన తుకారంకు చెందిన 4 గొర్రెలు రాత్రి పిడుగు పడి మృతి చెందడంతో బాధితులు కన్నీరు కార్చారు. తమను ప్రభుత్వం ఆర్థికంగా తుకారంను ఆదుకోవాలని కురుమ సంఘం నాయకులు సంజీవ్ యాదవ్, భీమన్నలు ప్రభుత్వానికి వినతి చేశారు.

## ఆర్టీసీ బస్సులో గుండెపోటుతో వ్యక్తి మృతి

**పెద్దశంకరంపేట, మే11 ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ నుండి సికింద్రాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో కూర్చున్న సీటులోనే గుండెపోటు రావడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం పెద్దశంకరంపేట మండల పరిధిలోని కోలపల్లి శివారులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లి ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న నాగధర్ గ్రామానికి చెందిన వడ్ల అంజయ్య సీట్‌లో కూర్చున్న సమయంలో గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలియగానే డ్రైవర్ బస్సును నిలిపివేసి అధికారులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు.

## యువకుడి ఆత్మహత్య

**చిన్నశంకరంపేట,మే11,ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల పరిధి చెన్నాయిపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధి చెన్నాయిపల్లి గ్రామానికి చెందిన శ్రీశైలం(23) ప్రవేటు పరిశ్రమలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గత కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యేవాడని కుటుంబసభ్యులు తెలిపారు. శుక్రవారం రాత్రి ఇంటి నుండి వెళ్లిన శ్రీశైలం గ్రామ శివారులోని వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని తండ్రి మల్లయ్య ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## దుర్గమ్మను దర్శించుకున్న జిల్లా మేనేజర్ హరికృష్ణ



వనదుర్గమ్మను దర్శించుకుంటున్న పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ హరికృష్ణ

**పాపన్నపేట, మే 11, ప్రభాతవార్త:**
ఏడుపాయల వనదుర్గా భవాని మాతను పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ హరికృష్ణ శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న హరికృష్ణను ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా హరికృష్ణ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రమేష్ గుప్తా, ఆలయ ధర్మకర్త రఘువీర్ నాగభూషణం, రైసు మిల్లరు అశోక్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## రెమ్యునరేషన్ అందరికి ఒకేలా ఇవ్వాలి

**-ఆర్‌డిఓకు టిఎస్ యుటిఎఫ్ బాధ్యుల వినతి**



ఆర్‌డిఓకు వినతి పత్రం అందచేస్తున్న టిఎస్ యుటిఎఫ్ ప్రతినిధులు

**నారాయణఖేడ్ టౌన్, మే 11, ప్రభాతవార్త:**
పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి రాష్ట్ర వ్యాప్తంగా అందరికి ఒకే విధంగా రెమ్యూనిరేషన్‌ను అందించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె అశోక్, రాష్ట్ర కమిటి సభ్యులు కావీనాథ్ జాదవ్‌లు అన్నారు. శనివారం ఆర్‌డిఓకు ఈ మేరకు వినతి పత్రం అందించిన సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు పూర్తయిన తర్వాత ఎన్నికల సిబ్బంది వారి వారి స్వస్థలాలకు చేరుటకు బస్సు సౌకర్యా ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి ఏసప్ప, నారాయణఖేడ్ మండల అధ్యక్షులుకె హరిసింగ్, మండల కార్యదర్శి మూడ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**-ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి**

**పెద్దశంకరంపేట, మే11 ప్రభాతవార్త:**
అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టరన సంజీవరెడ్డి అన్నారు. శనివారం పట్టణానికి చెందిన పలువురు మైనారిటీ నాయకులు, ఎస్‌వైసీ ఫౌండేషన్ అధ్యక్షులు ఎండీ, సాబెర్‌హుస్సేన్ కాంగ్రెస్ నాయకులు ఆర్‌ఎన్. సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్‌ల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధు, సీనియర్ నాయకులు సురేందర్‌రెడ్డి, విగ్రం శ్రీనివాస్‌గౌడ్, ఆర్‌ఎన్. సంతోష్, నారాగౌడ్, సత్యనారాయణ, గంగారెడ్డి, వేణుగోపాల్‌గౌడ్, విటల్‌రెడ్డి, భానుగౌడ్‌తో పాటు పార్టీలో చేరిన వారిలో అహ్మద్ హుస్సేన్, జియా, షాకీర్, నిస్సార్, కజీమ్ తదితరులు ఉన్నారు.

## బిఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

**-కండువాలు కప్పిన ఎమ్మెల్యే మాణిక్‌రావు**

**జహీరాబాద్, మే 11, ప్రభాతవార్త:** మండలంలోని కొత్తూర్(బి) గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ నాయకులు బిఆర్‌ఎస్‌లో చేరారు. బిఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, బాలిరెడ్డి, అంజీగౌడ్, నర్సింహా, సంజీరెడ్డిలకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు బిఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప, మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, సొసైటీ చైర్మన్ మచెందర్, ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి, నాయకులు రమేష్‌రెడ్డి, యూనిస్, ఎస్ బాబు, శ్రీకాంత్, అహ్మద్, తాజు, మాణిక్, యేసు, అరుణ్, అశోక్, రాజు, మల్లికార్జున్, మోహన్, కుమార్, శ్రీధర్, రవి, విక్రమ్, దశరథ్, ప్రశాంత్, నబి, సహబ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలి

**-మెదక్ జిల్లా యూత్ ఫెడరేషన్ అధ్యక్షుడు వెంకటేశం**



అవగాహన కల్పిస్తున్న మెదక్ జిల్లా యూత్ ఫెడరేషన్ అధ్యక్షులు వెంకటేశం

**సంగారెడ్డి టౌన్, మే 11, ప్రభాతవార్త:**
ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా యూత్ ఫెడరేషన్ అధ్యక్షులు వెంకటేశం అన్నారు. శనివారం మెదక్ జిల్లా యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో ఓటర్ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జి వెంకటేశం మాట్లాడుతూ తన ఒక్క ఓటుతో పోయేదేముందని నిర్లక్ష్యం వహించవద్దని, 1999లో ఒక ఓటుతో భారత ప్రభుత్వం అధికారం కోల్పోయిందని గుర్తు చేశారు. గతంలో ఒకటే ఓటు తేడాతో ఆంగ్లంపై గెలిచి హిందీ మన దేశ జాతీయ భాషగా గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. మెడ్వాన్ సంస్థ డైరెక్టర్ హెచ్ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటేయాలని, తమ తమ పోలింగ్ బూత్‌లలో 100 శాతం ఓటింగ్ జరిగేలా ప్రతి ఒక్క ఓటరు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మెడ్వాన్ ఓ-ఆర్డినేటర్ మోజీబ్, మహిళలు పాల్గొన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న కేరళ ఐజిపి లక్ష్మణ్



స్వామి వారిని దర్శించుకొని వస్తున్న కేరళ ఐజీపీ

**కొమురవెల్లి, మే 11, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని కేరళ ఐజీపీ జి.లక్ష్మణ్ శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అర్చకులు, ఎస్ఐ నాగరాజు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా పెద్దఎత్తున మద్యం తరలింపు

**-చోద్యం చూసిన ఎక్సైజ్ పోలీసులు...**
**-రామాయంపేటలో ఎన్నికల కోడ్ అపహాస్యం..?**




రామాయంపేటలో ఉన్న అమృత బార్

**రామాయంపేట, మే 11, ప్రభాతవార్త :**
ఈనెల 13వ తేదీ సోమవారం నాడు తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మద్యం, డబ్బుల పంపిణీ యదేచ్ఛగా సాగుతుంది. ఓటర్లు ఆయా పార్టీల నాయకుల ప్రలోబా లకు గురికాకుండా ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసినప్పటికీ, ఆయా పార్టీలు మాత్రం ఒక అడుగు ముందుకేసి ఓటర్లను తమ వైపుకు తిప్పు కోవడంలో సఫలీకృతులైనట్లు చెప్పవచ్చు. కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు ప్రచార సమయంలో ఎన్నికల కోడ్‌ను ఎంత మా త్రం పట్టించుకున్న పాపాన పోలేదన్న విమర్శలు ఉన్నాయి... కార్నర్ మీటింగ్లో ట్రాఫిక్‌కు ఎంతో ఇబ్బంది కలిగిన వారు తమ ప్రచారం మాత్రం కొనసాగించుకున్నారు. ఈ విషయంలో ఎన్నికల సంఘం అధికారులు కూడా చూసి చూడనట్లుగా ఉండిపోయారు. మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా నీలం మధు, బీఆర్ఎస్ అభ్యర్థిగా వెంకట్రామిరెడ్డి, బిజెపి అభ్యర్థిగా రఘునందన్‌రావు పోటీలో ఉన్నారు. అయితే గత మూడు రోజుల నుంచి రామాయంపేట పట్టణం లో ఆయా పార్టీలు మద్యం, డబ్బుల పంపకాన్ని వేగవంతం చేశాయి. పట్టణంలో ఉన్న కుల సంఘాల పెద్దలను తమ వద్దకు పిలిపించుకొని వారిని తమ వైపు తిప్పుకోవడానికి శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తు న్నారు. సోమవారం నాడు ఎన్నికలు జరుగుతుండడంతో శనివారం సాయంత్రం నుంచే వైన్స్ షాపులు, బార్లను మూసివేశారు. దీంతో ముందస్తుగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు మ ద్యాన్ని నిలువ ఉంచుకున్నట్లు తెలుస్తుంది. స్థానికంగా ఉన్న అమృత బారు యాజమాన్యం నిబంధనలు పూర్తిగా తుంగలో తొక్కేసింది. శనివారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు ఈ బారులో నుండి అక్రమంగా మద్యం కాటన్‌లు పెద్ద మొత్తంలో బయటకు వెళుతూనే ఉన్నాయి. అయితే మద్యపాన ప్రియులు బారులో కూర్చొని తాగడానికి అనుమతి ఉంది, ఎట్టి పరిస్థితుల్లోనూ బారులో నుంచి మద్యాన్ని బయటకు అమ్మకూడదన్న నిబంధనలు స్పష్టంగా ఉన్నప్పటికీ, ఈ బారు యాజమాన్యం ఆ నిబంధనలను తుంగలో తొక్కి, రోజంతా య దేచ్ఛగా వైన్స్ మాదిరిగా అమ్మకాలు సాగించింది. కాటన్‌ల కొద్ది కాటన్‌ల మద్యం బాటిల్‌లు బారులో నుంచి బయటకు అమ్ముతున్నారని సమాచారం రావడంతో విలేకరులు అక్కడికి వెళ్లి చూడగా వాస్తవాలు బయటపడ్డాయి. ఇంతకుముందు కూడా ఇదే అమృత బారులో యాజ మాన్యం మందు బాబులకు గడువు ముగిసిన బీరులను సప్లై చేసి అడ్డంగా దొరికిపోయింది. నిబంధనలకు విరుద్ధంగా బారు పని చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

### మద్యాన్ని బారులో నుంచి బయటకు అమ్మకూడదు

**-ఎక్సైజ్ సీఐ రాణి వివరణ...**

రామాయంపేట పట్టణంలో ఉన్న అమృత బార్ యాజమాన్యం నిబం ధనలు తుంగలో తొక్కి మద్యం కాటన్‌లను బయట వ్యక్తులకు అమ్ము తున్న విషయంలో స్థానిక ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాణి వివరణ ఇచ్చారు. మద్య ప్రియులు బారులో కూర్చొని సేవించడానికి మాత్రం అనుమతి ఉందన్నారు. అంతే తప్ప బారు యాజమాన్యం బయటి వ్యక్తులకు మద్యాన్ని అమ్మకూడదని తెలిపారు. తాము (విలేకరులం) బారు వద్ద ఉన్నామని, బారులో నుంచి మందు కాటన్‌లు బయటికి వెళ్తున్నాయని, కానిస్టేబుల్‌ను పంపిస్తారా..? అని ప్రభాతవార్త విలేకరి ప్రశ్నించగా...మంచిదండి మంచిది నాకు పై ఆఫీసర్ నుంచి కాల్ వస్తుంది అని సీఐ రాణి ఫోన్ పెట్టేశారు.

# సిద్దిపేట మినీ స్టేడియంలో త్వరలోనే ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు నిర్వహిస్తాం

**-ఉచిత సమ్మర్ క్యాంపులను క్రికెట్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి**
**-హెచ్‌సీఏ అధ్యక్షుడు : జగన్ మోహన్**



క్రీడాకారులతో మాట్లాడుతున్న హెచ్‌సీఏ అధ్యక్షులు జగన్

**సిద్దిపేట రూరల్, మే 11, ప్రభాతవార్త:**
సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మినీ క్రికెట్ స్టేడియంలో త్వరలోనే ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఏర్పాటు చేస్తామని హైదారాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్‌మోహన్ తెలిపారు. రాష్ట్రంలో 29 జిల్లా కేంద్రాల్లో హెచ్‌సీఏ అధ్వర్యంలో క్రీడాకారులకు ఏర్పాటు చేసిన ఉచిత సమ్మర్ క్రికెట్ క్యాంపును హెచ్‌సీఏ అధ్యక్ష, కార్యదర్శులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు చొరవతో అద్భుతమైన క్రికెట్ మైదానం ఏర్పాటు చేసుకున్నామన్నారు. త్వరలోనే స్టేడియంలో ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. సిద్దిపేటలోని సమ్మర్ క్యాంపులో 200 ఒది క్రీడాకారులు ట్రైనింగ్ తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల మంది క్రీడాకారులు ఉచిత క్రికెట్ క్యాంపులో ట్రైనింగ్ తీసుకుంటున్నారని తెలిపారు. ఉచిత శిక్షణ క్యాంపులో పాల్గొంటున్న వారికి హైదారాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్వర్యంలో విలువైన సర్టిఫికెట్ అందజేస్తామన్నారు. అలాగే హెచ్‌సీఏ వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేయిస్తామని వారు అడే ప్రతి మ్యాచ్ రికార్డు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేటలో మరిన్ని మ్యాచ్‌లు అడించడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో హెచ్‌సీఏ ఉపాధ్యక్షులు దల్జిత్ సింగ్, కార్యదర్శి దేవరాజ్, మెదక్ జిల్లా కార్యదర్శి రాజేందర్, సిద్దిపేట కార్యదర్శి కలకుంట్ల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్ వద్ద కటుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలి



నర్సాపూర్‌లోని బివిఆర్ఐటి కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్ లను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి. కలెక్టర్ రాహుల్‌రాజ్ తదితరులు

**-జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**
**-స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి**

**నర్సాపూర్ మే, 11. ప్రభాతవార్త:**
స్ట్రాంగ్ రూమ్ వద్ద కటు దిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలనిజిల్లా ఎన్నికల అధికారి ,జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ పేర్కొన్నారు.సాధారణ ఎన్నికలు2024 ఎన్నికల నియమావళి అమలులో బాగంగా శనివారం నర్సాపూర్ సమీపంలోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లను ఆయన పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూస్ట్రాంగ్ రూమ్ వద్ద కటు దిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని సూచించారు.కట్టుదిట్టమైన ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా పటిష్ట పర్చాలని ఆయన అన్నారు. అంతేగాక కౌంటింగ్ రోజున ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని,కౌంటింగ్ సెంటర్‌లలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అయన అధికారులకు సూచించారు.ఈకార్యక్రమంలోజిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ రాహుల్‌రాజ్ వెంట ఎన్నికల అధికారి ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి,తహశీల్దార్ లు కమలాద్రి, శ్రీనివాస్ చారి,ఆంజనేయులు,ఎన్నికల సిబ్బంది తదితరులున్నారు.

# కూలే స్థితిలో ఉన్న కరెంటు స్తంభం

**-పట్టింపు లేని విద్యుత్ అధికారులు**
**-ఆందోళనలో వాహనాదారులు, రైతులు**

**కొమురవెల్లి, మే 11, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఐనాపూర్ ఎల్లమ్మ గుడి నుంచి తిమ్మారెడ్డిపల్లి వెళ్లే దారిలో మొదటి కెనాల్ కాలువ సమీపంలో సింగిల్ ఫేస్ కరెంటు లైన్ స్తంభం భూమి భాగాన విరిగిపోయి ఉన్న పట్టించుకునే నాథుడు లేడని గ్రామస్తులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. స్తంభానికి సపోర్టుగా ఉన్న వైర్ కూడా గత సంవత్సరం వడగళ్ల వానకు తెగిపోయి శిథిలావస్థకు చేరుకుందని తెలిపారు.దీనికి ఎదురుగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకర స్థితిలో ఉండడంతో వాహనదారులు, పరిసరా వ్యవసాయ దారులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. వైర్లకు సపోర్టుగా కట్టెలు కట్టిన నిలువ లేని స్థితిలో సింగిల్ ఫేస్ వైర్ కనబడుతుందని తెలిపారు. కొమురవెల్లి సబ్ స్టేషన్ ఏఈ, జూనియర్ లైన్‌మెన్, హెల్పర్లకు గత సంవత్సరం నుంచి మొరపెట్టుకుంటున్న పట్టించుకోవడం లేదని తెలిపారు. విరిగిన సపోర్టు వైర్ తెగిన స్తంభమును రీప్లేస్ చేసి కరెంటు వైర్‌ను గుంజి లైన్ వేయమంటే ఎవరు పట్టించుకోవడం లేదని తెలిపారు. ఏఈకి సమస్యను ఎన్ని సార్లు విన్నవించిన పెడచెవిన పెడుతున్నారని పేర్కొన్నారు. కరెంటు స్తంభం రోడ్డు వైపు వంగి రోడ్డుపై కూలేస్థితిలో ఉందన్నారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఓటర్లూ ..పదండి ముందుకు..!

**హైదరాబాద్, మే 11,ప్రభాతవార్త:**
గ్రేటర్ హైదరాబాద్ కోటిమందికి పైగా నివసిస్తున్న మహానగరం, ప్రతిసారి ఎన్నికల్లో మాత్రం ఓటింగ్ శాతం చాలా తక్కువగా నమోదవుతుంది. ఏ ఎన్నికలైనా 50శాతానికి మించి దాటడం లేదు. ఓటర్లలో నిర్లిప్తతతో పోలింగ్ కేంద్రాలకు రావడం లేదని విమర్శలున్నాయి. చదవుకున్నవారు, ఐటీ ఉద్యోగులు, యువత నిరాశక్తత వదిలి ఉత్సాంగా ఓటు వేసేలా హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారులు ప్రత్యేక దృష్టిసారించారు. ఈసారి ఎలాగైనా భాగ్యనగరంలో భారీగా ఓటింగ్‌శాతం నమోదయ్యేలా ప్రణాళికలు రూపొందించారు. పోలింగ్ శాతం తగ్గేందుకు మూలకారణాలు వెతికి ..పోలింగ్ పెంచే చర్యలకు చేపట్టారు. మహానగరంలో అధికంగా విద్యావంతులు, ఉద్యోగులున్నా .పోలింగ్‌శాతం మాత్రం పడిపోతూ వస్తుంది. 2020 గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో 46శాతం, 2019 లోక్‌సభ ఎన్నికల్లో 45, 2018 అసెంబ్లీ పోరులో 50శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. అలాగే 2023 ఎన్నికల్లో 48 శాతం నమోదైంది. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో 70శాతం నుంచి 90శాతం వరకు నమోదవుతుంటే .హైదరాబాద్‌లో మాత్రం గణనీయంగా పతనమవుతూ వస్తుంది.

### బుల్లెట్‌కన్నా..శక్తివంతమైంది బ్యాలెట్

బుల్లెట్‌కన్నా..శక్తివంతమైంది బ్యాలెట్ అని అబ్రహం లింకన్ అన్నట్లు ప్రజాస్వామ్య పాలనకు శ్రీకారం చుట్టాల్సిన తరుణమిది. అతుకులు గతుకులతో ఉండే రహదారులతో చీచీ ఇవేం రహదారులు..పేరుకుపోయిన మురుగుతో కాల్వల కంపు...ముఖానికి పౌడరేసుకున్నట్లుగా అమ్మే ఇదేం దుమ్ము..పొగలు చిమ్మే కాలుష్యం..పైపెచ్చు భరించలేని రణగొణధ్వనులుతో పట్టణాల్లో సామాన్యుడు పడే కష్టాలు నిత్యకృత్యం. బతుకుల మారవా అభివృద్ధి చెందాల్సి పట్టణాలు పల్లెలను మరిపిస్తున్నామని నిష్టూరమాడటం ఇంకేనాళ్లు..? ఎన్నికల్లో ఓటుతో సుపరిపాలనకు బీజం వేయాల్సిన సమంలో దూరంగా ఉండటం..తదుపరి బాధపడటం భావ్యమా..?అందుకే మేల్కొనండి. ఓటుతో అభివృద్ధికి బాటు వేయండి...గత వైఫల్యాలకు చరమగీతం పాడి వందశాతం పోలింగ్‌కు నడుం బిగించండి.

### ఒక్కఓటే కదా అనుకుంటే పొరపాటే..

నా ఒక్కఓటే కదా..వేస్తే ఎంత వేయకుంటే ఎంత అనుకునేవారివల్లే ఇదంతా.. భవిష్యత్తును నిర్దేశించే ఓటునే అపహాస్యం చేస్తే తదుపరి నష్టమెవరికీ గ్రామీణ ప్రాంతాల్లో కిలోమీటర్ల కొద్దీ నడిచి ఓటేసే వారెందరో..కానీ మహానగరంలో సకల సౌకర్యాలు ఉన్నాయి. పోలింగ్ కేంద్రం తెలియకపోయినా గూగుల్‌లో వెతికిపట్టుకునే పరిజ్ఞానం ఉంది. అలాంటప్పుడు ఓటుకెందుకు దూరంగా ఉండాలి.గతంలో ఒక్కఓటుతో ఓడిన ప్రజాప్రతినిధులు ఎందరో ..కార్పొరేటర్ ఎన్నికల్లోనూ ఒక్కఓటు ఎంతోకీలక భూమిక పోషించింది.

### సెలవనుకుంటే ..ఆశలకు సెలవే

ఎన్నికలొచ్చాయంటే చాలు..సెలవంటూ ముందుస్తు ప్రణాళిక సిద్ధం చేసుకునే యువతరం ఉండటం దయనీయం. ఉద్యోగాలు,ఫీజులంటూ పోరాటం చేసే యువ విద్యార్థులు ఎన్నికలప్పుడు కనుమరుగవడవం తగునా..?విద్యావ్యవస్థలో మార్పు రావాలంటే ఓటే కదా ఆయుధం. దాదాపు అన్ని పట్టణాల్లోనూ ఓటు వినియోగించుకుంటున్న యువత సగమే..మిగతా సగం టూర్లు ..విందులతో కాలక్షేపం చేస్తున్నారు. ఓటు హక్కులేని విద్యార్థులు తమకుటుంబీకులకు తెలిసిన వారిని ఓటుపైపు నడిపించాలి.

### "నాఓట్ "యాప్‌లో పూర్తి సమాచారం..

ఓటర్లకు మరింత దన్నుగా ఉండేందుకు వీలుగా ఎన్నికల కమీషన్ "నాఓటు" అనే యాప్ కొత్తగా అందుబాటులోకి తీసుకొచ్చింది. మొత్తం ఆరు రకాల ఐచ్ఛికాలతో రూపొందించింది. దీనితో పోలింగ్‌రోజున ఓటరు సులభంగాతన ఓటు హక్కుని వినియోగించుకోవచ్చు.ప్రత్యేకించి దివ్యాంగ ఓటర్లకు ఇదిఎంతో దోహదపడనుంది.పికప్ సర్వీస్ అనేఐచ్చికాన్ని ప్రత్యేకంగా దివ్యాంగ ఓటర్లకోసం అందుబాటులో ఉంచారు, తమ ఎపిక్ సంఖ్యను నమోదు చేస్తే వీరిని పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్ళాలి అనే సందేశం స్థానిక బీఎల్వోకు వెళ్తుంది. అయితే చరవాణి నంబర్ ఓటర్ జాబితాతో అనుసంధానం చేయడం తప్పనిసరి. పోలింగ్ కేంద్రానికి చేరుకోవడం కోసం ఇందులో గూగుల్ మ్యాప్‌సాయాన్ని ఉంచారు. ఈఆప్షన్‌ను ఎంచుకొని తమ పోలింగ్ కేంద్రం నమోదుచేస్తే జీపీఎస్ సాయంతో నేరుగా కేంద్రానికి చేరుకోవచ్చు. సమీపంలోని పోలింగ్‌కేంద్రం,పోలీస్ స్టేషన్, బస్టాండ్ ఎక్కడుందో తెలుసుకునేందుకు వీలుగా ఈయాప్‌ను రూపొందించారు. దూర ప్రాంతాల నుండి వచ్చిఓటు వేసి తిరిగి తమస్థలాలకు వెళ్ళే వారికి ఇది ఎంతో దోహదపడుతుంది. యాప్‌డౌన్‌లోడ్ కోసం గూగుల్ స్టోర్‌లోకి వెళ్ళి నాఓటు అని టైప్‌చేస్తే సరిపోతుంది. ఎలాంటి రిజిస్ట్రేషన్ అవసరం లేకుండా ఈయాప్ ద్వారా సేవలు పొందవచ్చు.

## దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడింది కమ్యూనిస్టులే..

**-మేడ్చల్ జిల్లా సిపిఎం కార్యదర్శి సత్యం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 11, ప్రభాతవార్త**
దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడింది, త్యాగాలు చేసింది కమ్యూనిస్టులు మాత్రమేనని మేడ్చల్ జిల్లా సిపిఎం కార్యదర్శి పి.సత్యం తెలిపారు. శనివారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేటలో ఏర్పాటు చేసిన జిల్లా విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు పలువురు సిపిఎం, సిఐటియు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ జిల్లా సిపిఎం కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ బిజెపి ఎదుగుదలను అడ్డుకోవటానికే కాంగ్రెస్‌కు సిపిఎం మద్దతు ఇస్తుందన్నారు. బిజెపి కార్పోరేట్ సంస్థలను ప్రోత్సహిస్తుందని ఆయన విమర్శించారు. ఇండియా కూటమిలో ఉన్న వారు దేశ ద్రోహులని అనటం సరికాదన్నారు. ఆదాని, అంబాని ఆస్తులు పెంచుతూ పేదల ఆస్తులు తగ్గించిందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈడి, సిబిఐ,ఐటి సంస్థలను దుర్వినియోగం చేస్తుందని ఆయన విమర్శించారు. బిజెపి వారు నిజమైన దేశభక్తులు అయితే ప్రజల స్థితిగతులను మార్చాలని అన్నారు. పేదల కోసం పనిచేసే రాజకీయ పార్టీలకు తమ మద్దతు ఉంటుందన్నారు. బిజెపిపై సిపిఎం నాయకులు విరుచుకపడ్డారు. బిఆర్‌ఎస్ బిజెపిని గెలిపించే బాధ్యత తీసుకోవద్దని, ఒక వేళ అలానే చేస్తే బిఆర్‌ఎస్ పతనానికి దారితీస్తుందన్నారు. ప్రజాస్వామ్య విలువలు కాపాడటానికి సిపిఎం పాటు పడుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జె.చంద్రశేఖర్, ఎం.వినోద, ఎర్ర అశోక్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాథోడ్ సంతోష్, ఎం.నరేశ్, సిపిఎం మండల కార్యదర్శి ఎం.కిష్టప్ప, సిపిఎం నాయకులు వై.ఎల్లయ్య, పలువురు సిఐటియు నాయకులు కూడ పాల్గొన్నారు.

### హకీంపేట్ ఆర్టీసి డిపో మార్కెటింగ్ ఎక్జిక్యూటీవ్ జెఎస్ రెడ్డికి ప్రధమ స్థానం

**శామీర్‌పేట, మే 11, ప్రభాతవార్త**
శ్రీరామనవమి ముత్యాల తలంబ్రాల బుకింగ్‌లో హకీంపేట్ ఆర్టీసి డిపో మార్కెటింగ్ ఎక్జిక్యూటీవ్ జెఎస్ రెడ్డికి ప్రధమ స్థానం దక్కి సత్కారం పొందారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ హకీంపేట్ ఆర్టీసి డిపోకు చెందిన మార్కెటింగ్ ఎక్జిక్యూటీవ్ జెఎస్ రెడ్డి ప్రధమ స్థానంలో నిలిచి సత్కారం పొందారు. టిఎస్ ఆర్టీసి ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు శ్రీరామనవమి రోజు భద్రాచలం శ్రీసీతారాముల వారి కల్యాణంలో ఉపయోగించిన ముత్యాల తలంబ్రాలు బుకింగ్ కొరకు, కల్యాణంకు వెళ్లలేని భక్తులు సౌకర్యార్థం ఆలయ కమిటీ వారితో టిఎస్ ఆర్టీసి యాజమాన్యం ఒప్పందం చేసుకోవటం జరిగిందన్నారు. ఇట్టి బుకింగ్స్‌లో హకీంపేట్ ఆర్టీసి డిపో మార్కెటింగ్ ఎక్జిక్యూటీవ్ జెఎస్ రెడ్డి గ్రేటర్ హైదరాబాద్ జోన్‌లో అత్యధికంగ బుకింగ్స్ చేసి ప్రధమ స్థానంలో నిలిచారు. ఆర్టీసి జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుధా పరిమల, గ్రేటర్ హైదరాబాద్ జోన్ డిప్యూటీ సిటిఎం, ఏటిఎంలు జెఎస్ రెడ్డిని సత్కరించి బహుమతిని అందజేసి అభినందించారు. గత రెండు సంవత్సరాల నుంచి ప్రధమ స్థానంలో నిలుస్తున్న హకీంపేట్ ఆర్టీసి డిపో మేనేజర్ భవభూతిని, అసిస్టెంట్‌మేనేజర్ రాజశేఖర్‌కు , హకీంపేట్ డిపో కార్గో సిబ్బందికి, ఉద్యోగులందరికి ప్రత్యేక దన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ ఆర్టీసిలోని అన్ని రీజినల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్‌లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు అండగా నిలుస్తాం

**-మాజీ వైస్ ఎంపిపి పాండు నాయక్**

**నందిగామ, మే 11, ప్రభాతవార్త:** ప్రజాసేవ అనేది నిరంతర ప్రక్రియ అని పదవులు ఉన్నా లేకున్నా ప్రజలతో ఉండి సేవలందిస్తానని బిజెపి నేత ఉమ్మడి మండలాలల మాజీ ఎంపిపి ఉత్తమ సేవా అవార్డు గ్రహీత పాండు నాయక్ స్పష్టం అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ని త్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను వార్తల రూపంలో ప్రభుత్వా నికి తెలియజేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టులు ఉంటా రని సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని అన్నారు. విధి నిర్వహ నలో ఎలాంటి జీతభత్యాలు లేకుండా సమాజ బాధ్యతతో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఎలాంటి ఆపద కలిగిన అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. గతంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మాజూరు చేయిస్తామని హామీలు ఇచ్చి విస్మ రించడం విచారకరమన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలుపరిచే వరకు పథకాలు లబ్ధిదారులకు చేరే వరకు ప్రజల పక్షాన ఉండి పోరాటం చేస్తామన్నారు.

## మూగబోయిన మైకులు.. ఆగిన ప్రచార రథాలు..

**హైదరాబాద్, 11 ప్రభాతవార్త**
లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగిసింది. మైకులు మూగబోయాయి. ర్యాలీలు నిలిచిపోయాయి. రోడ్‌షోలు, కర్నార్ మీటింగ్‌లు, బహిరంగసభలు ముగిసిపోయాయి. మాటల తూటాలు ఆగిపోయాయి. ఎన్నికల ప్రచారంతో హోరెత్తిన నగరంలో నిశ్శబ్ధ వాతావరణం నెలకొంది.బస్తీలు, కాలనీల్లో విస్కతంగా పర్యటించిన అభ్యర్థులు కాళ్లకు విశ్రాంతినిచ్చారు.శనివారం సాయంత్రం 5 గంటలకు నగరంలో ప్రచారం పరిసమాప్తమైంది. ఇక మిగిలింది ఒక్కరోజే. సైలెంట్ ప్రచారం, ఓటింగ్‌పై దృష్టి సాధించారు. గంపగుత్త ఓట్లు ఎలా పొందాలనే వ్యూహాలకు పదును పెడుతున్నారు.ఓట్లకు నోట్ల పంపిణీకి రహస్య మంతనాలు మొదలయ్యాయి. అవి గుంభనంగా ఎక్కడ జరగాలో అక్కడ గుట్టుగా జరుగుతున్నాయి. నగదు చేతులు మారుతోంది. కొన్ని చోట్ల పనుల హామీలు పొందినట్లు తెలుస్తోంది. ఈ ఎఇన్నకల్ని మూడు ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా, సవాల్‌గా తీసుకున్నాయి. గ్రేటర్ పరిధిలో సికింద్రాబాద్, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గాలతో పాటు విభిన్న జాతులు, సంస్కృతులు ప్రజలుండటంతో అన్ని పార్టీలూ రాజధాని నగంర పై ప్రత్యేక దృష్టసారించాయి. దీంతో అన్ని పార్టీల అగ్రనేతల్ని ప్రచారంలోకి దింపడంతో ఒక రకంగా నగరం ఉక్కిరిబిక్కిరయ్యింది. వీఐపీల పర్యటనలతో, ట్రాఫిక్ మళ్లింపులతో కొన్ని ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. కాంగ్రెస్ నుంచి రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి, బిఆర్‌ఎస్‌కు ప్రత్యేక జాతీయ నేతలు లేకపోవడంతో కెటిఆర్‌లు చక్కబెట్టారు.గ్రేటర్‌లో కెటిఆర్ అన్ని నియోజకవర్గాల్లో రోడ్‌షోలు నిర్వహించారు.

ప్రచారం చివరి రోజు మెజార్టీ అభ్యర్థులు బైకులు, వాహనాలతో లోక్‌సభ నియోజకవర్గంలోని ప్రధాన మార్గాల్లో ర్యాలీ నిర్వహించారు. వందలు, వేల సంఖ్యల్లో బైక్‌లతో బల ప్రదర్శన చేశారు. దీంతో పలు ప్రాంతాల్లో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఇంటింటి ప్రచారంతో పాటు అభ్యర్థులకు మద్దతుగా పార్టీల అగ్రనేతలూ రోడ్ షోలు, కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. మెజార్టీ స్థానాల్లో మూడు ప్రధాన పార్టీల మధ్యే పోటీ ఉంది. విజయం లక్ష్యంగా అభ్యర్థులంతా విస్కృత ప్రచారం నిర్వహించారు. ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటూనే, గెలిపిస్తే ఏం చేస్తామో వివరిస్తూ ఓటర్ల అదరణ చూరగొనే ప్రయత్నం చేశారు. ముందుగా బిజెపి అభ్యర్థులను ప్రకటించగా, ప్రచారానికి వారికి ఎక్కువ సమయం లభించింది. నామినేషన్ల దాఖలు ప్రక్రియ మొదలైన అనంతరం అధికార పార్టీ అభ్యర్థులు ప్రచారంలో జోరు పెంచారు. కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌ల అభ్యర్థుల ప్రకటనలో కొంత జాప్యం జరిగింది.

### పరిమిత సంఖ్యలో ఓట్ల కొనుగోలు..

అసెంబ్లీ,పార్లమెంట ఎన్నికలు విడివిడిగా రావడంతో ఎన్నికలపై సర్వత్రా ఆసక్తి ఎన్న గిల్లింది.ఎమ్మెల్యే ఎన్నికలు ముగియడంతో స్థానిక నేతల్లో ఆసక్తి తగ్గడం రికార్డు స్థాయిలో ఊష్ణాగ్రతలు నమోదు అవుతుండటంతో ఎన్నికలపై ఆసక్తి జాడ లేకుండా పోయింది. అభ్యర్థి ఆయా ప్రాంతాల్లో పర్యటించిన సందర్భాల్లో తప్ప పార్లమెంట్ నియోజవకవర్గ వ్యాప్తంగా ఏకకాలంలో ప్రచారం జరుగుతున్న సందర్భాలు లేవు. దీంతో ఓటింగ్‌కు కొద్ది గంటలే ఉండటంతో తెర వెనుక ఎత్తులకు నేతలు పదను పెట్టారు. ఒక్కో పార్లమెంట్ పరిధిలో 14లక్షలకు పైగా ఓటర్లు ఉండటంతో తమవి కావు అనుకున్న ఓట్ల టార్గెట్ చేసి కొనుగోలు చేసే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ప్రధానంగా గ్రేటర్‌లో మూడు పార్టీలు ఈతరహా కసరత్తు వైపు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తుంది. ప్రధానంగా పేద,మధ్యతరగతి ప్రజల ఓట్లు లక్ష్యంగా చేసుకుని వారు నివాసముండే బస్తీలు, కాలనీల్లో పెద్దఎత్తున ప్రలోభాలకు సిద్ధమౌవుతున్నారు.

### అభ్యర్థుల్లో టెన్షన్..టెన్షన్

రేపే పోలింగ్ జరగనుండటంతో ఆయా పార్టీల నుంచి ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది.కంటిమీద కునుకులేకుండా ఇప్పటి వరకు ప్రచారం కొనసాగించారు. పార్టీల పరంగా వారివారి మెనిపెస్టోతో హామీలు ఇచ్చినప్పటికీ స్థానికంగా అభ్యర్థులు సైతం తాము గెలిస్తే పాలక వర్గాలకు,పాలన వారికి పనులు చేసిపెడతామంటూ హామీలు ఇచ్చారు.ఎన్నికలంటే ముందు రోజు కీలకం కావడంతో ప్రత్యర్థులు ఎలాంటి వ్యూహాలు అమలు చేస్తున్నారనే దానిపై ఆరాతీస్తున్నారు. ప్రచారం ముగియడంతో అర్ధరాత్రుల సమయంలో రహస్య మంతనాలు జరుపుతున్నారు. ముఖ్యంగా మహిళలు, యువకులను మచ్చిక చేసుకోవడంతో పాటు ఆయా కులసంఘాలు,ఉగ్యోగసంఘాలు, వివిధ బస్తీల నాయకులతో మంతనాలు జరుపుతున్నారు. తాము గెలిస్తే అన్నివిధాల సహకరిస్తామని తమకాలనీని అభివృద్ధి చేసేలా నిధులు కేటాయిస్తామని హామీలిస్తున్నారు.

## ప్రతి ఓటరు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-సమావేశంలో రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక**
**-సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలు : డిసిపి శ్రీనివాస్**

**అత్తాపూర్ మే11,ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఈనెల 13 జరుగనున్న పోలింగ్‌లో ప్రతి ఓటరు పాలుపంచుకుని స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ శశాంక తెలిపారు.పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు.శనివారం రాజేందర్ నగర్‌లోకి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చేవెళ్ల డిసిపి శ్రీనివాస్‌తో కలిసి కలెక్టర్ శశాంక,పోలింగ్ కౌంటింగ్ కోసం చేపట్టిన ఏర్పాట్ల గురించి వివరాలను వెల్లడించారు.